విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

ఆదివారం 31 ఆగస్టు 2025 8 పేజీలు

సురవరం సతీమణిని మహిళా సమాఖ్య నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-విజయవాడ: సీపీఐ అగ్ర నాయకుడు సురవరం సుధాకరరెడ్డి ఇటీవల మరణించడంతో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శనివారం సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి విజయలక్ష్మిని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు అక్కినేని వనజ, దుర్గాభవాని, పంచదార్ల దుర్గాంబ పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

బార్లు కేటాయింపునకు
స్పందన కరువు

- నగరంలో ఆసక్తి చూపని దరఖాస్తుదారులు
- జిల్లాలో సాధారణం 130, గీత కార్మికులకు 10 బార్లు
- లాటరీ పద్ధతిలో కేటయించిన కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన బార్ పాలసీలో భాగంగా మూడు సంవత్సరాలకు గాను లాటరీ పద్ధతిలో బార్ల కేటాయింపులకు స్పందన కరువైంది. విజయవాడ నగరంలో బార్లను తీసుకోవడానికి దరఖాస్తుదారులు పెద్దగా ఆసక్తి చూపలేదు. కేవలం జిల్లాలో మాత్రం ఆశించిన స్థాయిలో దరఖాస్తుదా రులు బార్లు దక్కించుకోవడంతో అధికారులు ఊపిరి పీల్చు కున్నారు. నగరంలో మిగిలి ఉన్న బార్లకు లాటరీ ద్వారా కేటాయించేందుకు మరల నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించారు. జిల్లా నుంచి పెద్ద ఎత్తున వచ్చిన దరఖాస్తుదారులకు లాటరీ పద్ధతిలో బార్లను కేటాయించారు. ఈ మేరకు కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ముందుగా ప్రకటించిన మేరకు శని వారం ఉదయం నుంచి బార్ల కేటాయింపు ప్రక్రియ ప్రారంభం

అయ్యింది. ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ విజయవాడ టి.శ్రీనివాసరావు, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు, దరఖాస్తుదారుల సమక్షంలో జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ లాటరీ తీసి పారదర్శకంగా బార్లు కేటాయింపు చేశారు. అనంతరం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి శ్రీనివాసరావు వివరాలను వెల్లడించారు. సాధారణ కేటగిరీ విభాగంలో 130 బార్లు, గీత కార్మి కులకు 10 బార్లు కేటాయించడం జరిగిం దన్నారు. విజయవాడలోని ఓపెన్ కేటగి రీలో ప్రకటించిన 130 బార్లకు గాను 75 బార్లకు మాత్రమే మొత్తం 262 దరఖాస్తులు వచ్చాయి. 55 బార్లకు ఒక్క అప్లికేషన్ కూడా రాలేదని తెలిపారు. వీటిలో నిబం ధనల ప్రకారం కనీసం 4 దరఖాస్తులు వచ్చిన 62 బార్ల కేటాయింపు లాటరీ ద్వారా జరిగిందన్నారు. ఓపెన్ కేటగిరీలో ఒక బార్‌కి రెండు దరఖాస్తులు, మరో 12 బార్లకు ఒక్కొక్కటి చొప్పున దరఖాస్తులు వచ్చాయని,. ఇలా నాలుగు కంటే తక్కువ దరఖాస్తులు వచ్చిన బార్లకు మరలా లాటరీ ద్వారా కేటాయించడానికి ఇదే నోటిఫికేషన్ గడువు పెంచడం జరుగుతుందన్నారు. ఒక్క దరఖాస్తు కూడా దాఖలు కాని 55 బార్లకు ఎక్సైజ్ కమీషనర్ గారి ఆదేశాల ప్రకారం

మిగతా 2 లో

ప్రాజెక్టులు సత్వరం పూర్తికి చర్యలు : పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగర ప్రజలకు అధునాతన వసతులు, అత్యుత్తమ సేవలందే లక్ష్యంగా చేపట్టిన ప్రాజెక్టులను త్వరితగతిన కార్యాచరణలోకి తీసుకురావడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని శంకరన్ మినీ హాల్‌లో కలెక్టర్ నాగలక్ష్మీ, మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యే మహ్మద్ నసీర్, హజ్ కమిటి చైర్మన్ షేక్ హసన్ బాషా, డిసిఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబులతో కలిసి జీఎంసీ పరిధిలో చేపట్టనున్న పివికె నాయుడు మార్కెట్, స్మార్ట్ స్ట్రీట్

ప్రాజెక్ట్, గ్రీన్ బెల్ట్ పెంపు వంటి ప్రాజెక్ట్ లపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తొలుత నగర కమిషనర్ పులి శ్రీనివాసులు నేతృత్వంలో ఆయా ప్రాజెక్ట్‌లపై పిపిటి ద్వారా వివరించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ గుంటూరు నగరానికి తలమానికంగా, ప్రస్తుతం ఉంటున్న వ్యాపారులకు మెరుగైన వసతి కల్పించేలా పీవీకేనాయుడు మార్కెట్ డిజైన్ ఉండాలన్నారు. క్షేత్ర స్థాయిలో వ్యాపారస్తులు, స్టేక్ హోల్డర్స్‌తో చర్చించి, వారి అభిప్రాయాలు, సూచనలను డిజైన్ రూపొందించడంలో పరిగణలోకి తీసుకోవాలన్నారు. ప్రధానంగా పార్కింగ్, ఎక్కువ షాప్‌లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్ట్‌పై మాట్లాడుతూ నగరంలో స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక ఉన్నతికి దోహదపడేలా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేయడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో డిజైన్ చేయాలన్నారు. అనంతరం మిషన్ గ్రీన్ గుంటూరు కాన్సెప్ట్ పై అందిన లోగోల్లో ఉత్తమ లోగో డిజైన్‌గా ఎంపికైన టి.శ్రీకృష్ణకు రూ.25 వేల నగదు బహుమతి అందించి, లోగోని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ ఖాజావలి, జీఎంసీ డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, అధికారులు పాల్గొన్నారు.

ఎరువుల షాపుల్లో
కలెక్టర్, ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-నరసరావుపేట : జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని పలు ఎరువుల షాపులు, గోడౌన్లలో కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ కె.శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఆర్డీఓ

కె.మధులత, తహశీల్దార్ కె.గోపాల్‌రావు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ కె.చంద్రశేఖర్, ఏవో సిహెచ్ ఆదినారాయణ, మండల వ్యవసాయ అధికారి ఐ.శాంతిలు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని మల్లమ్మ సెంటర్‌లో గల శ్రీనివాస తిరుమల ఫర్టిలైజర్స్ షాపులో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్, ఇన్వాయిస్‌లు పరిశీలించారు. యూరియా భౌతిక నిల్వలు వ్యత్యాసం ఉన్నందున 108 బస్తాలకు అమ్మకాలను నిలుపుదల చేయడమైనది. ఎరువుల డీలర్ వద్ద వారు అమ్మకం జరిపిన రైతుల అడ్రస్, ఫోన్ నెంబర్

మిగతా 2 లో

వ్యవసాయ శాఖ యంత్రాంగాన్ని కదిలించిన సీపీఐ



ఆధార్ ఆధారంగానే ఎరువులు సరపరా చేయాలని డిమాండ్

విశాలాంధ్ర-తిరువూరు: వ్యవసాయ డివిజనల్ అధికారి, మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద సీపీఐ తిరువూరు నాయకత్వం ఆధ్వర్యంలో ఎరువుల కొరత, ఎరువులు బ్లాక్ మార్కెట్ లోకి వెళ్లకుండా చూడాలని, రైతులకు ఆధార్ కార్డు మీద ఎరువులు డీఏపీ, వగైరాలు ఇవ్వాలని. రైతులకు పట్టాదార్ పాస్ బుక్కులు వన్ బి. భూములు ఆన్లైన్ అవని రైతులు ఎంతోమంది ఉన్నారని ప్రభుత్వం సంబంధిత అధికారులు పాస్ బుక్ నిబంధనలను సడలించి రైతులకు ఆధార్ ఆధారంగానే సరిపడా ఎరువులను పురుగుమందులను ఇవ్వాలని. డివిజన్లోని చాలా చోట్ల రైతులను వివిధ భూమి పాసు బుక్కులు సంబంధిత వగైరాలు కావాలని ప్రైవేటు ఎరువుల షాపులు యజమానులు రైతులను అడుగుతున్నారు. ఇప్పటికే రైతులు వ్యవసాయ సీజను మొదలవగా భూమి పాసు బుక్కులను వివిధ బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్నారు, గ్రామాల్లో చాలామంది సన్నా చిన్న కారు రైతులు ప్రభుత్వ బంజర భూములు, వివిధ రకాల భూములు పేద రైతుల చేతుల్లో ఉండి ఆ భూములను సాగు చేసు కుంటున్నారు. అటువంటి భూములకు ప్రభుత్వాలు హక్కు పత్రాలు కల్పించ లేదు. వీరికి రైతులకు అందే ఎటువంటి పరిహారం సబ్సిడీలు ఎరువులు వగైరాలు

మిగతా 2 లో

మొదటి పేజీ తరువాయి

వ్యవసాయ శాఖ యంత్రాంగాన్ని కదిలించిన సీపీఐ

అందలేదు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని సమర్థిత అధికారులు ఆధార్ ఆధారంగానే ఎరువులు అందించాలని కోరుతూ.. ఎరువులను తిరువూరు డివిజన్లోని అన్ని మండలాల్లో షాపుల యజమానులు ఎరువులను బ్లాక్ చేయ కుండా. వివిధ రకాల ఆధారాలు లేని కారణం చేత రైతులకు అందని ఎరువు లను ప్రైవేటు షాప్ యజమానులు. కృత్రిమ కొరత సృష్టించి నియోజకవర్గం లోని రైతులను ఇబ్బంది పెట్టకుండా అధికారుల పర్యవేక్షణలో రైతులకు ఆధార్ కార్డుల ఆధారంగానే ఎరువులు పంపిణీ చేసి రైతులకు సహకరిం చాలని సంబంధిత అధికారులను కలిసి విన్నవించారు. వారు స్పందిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా ఎరువులను సక్రమంగా రైతులకు అందించే దానికి తమ వంతు సహకారం ఉంటుందని సంబంధిత సీపీఐ బృందానికి భరోసా ఇచ్చారు. దానికి ప్రతిస్పందనగా తిరువూరులోని ప్రైవేట్ ఎరువులు పురుగుమందుల షాపులను రికార్డ్స్ స్టాక్ రిపోర్టులు ఎన్నెలు పరిశీలించారు. ఇప్పటికే తిరువూరు ప్రాంతంలోని వివిధ షాపులలో స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీపీఐ నాయకత్వం స్పాంటేనియస్‌గా చేసిన కార్యక్రమానికి స్పందించిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు. వ్యవసాయ అధికారి ఎంఏఓ పద్మ స్పందిస్తూ, ఎమ్మార్వో, పోలీస్ ఎస్ఐ సిబ్బంది కలిసి తిరువూరులోని పలు ఎరువుల దుకాణాలను పరిశీలించి, స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, ఇన్వాయిస్ బిల్లులు తనిఖీ చేసి సంయుక్త పరిశీల చేశారు. మండల వ్యవసాయ అధికారి పి పద్మ, తహసీల్దార్ యం.ఉదయ భాస్కర్, కె వి జి వి సత్యనారాయణ, టాస్క్ ఫోర్స్ టీమ్, ఏ డి ఏ ఏ. వి ఎస్ రంగారావు స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డు, ఇన్వాయిస్‌లు తనిఖీ చేశారు. స్టాక్ బోర్డు నందు ఎరువుల నిల్వ, ధరలు పరిశీలించారు. డీలర్స్ అందరూ ప్రతి రోజు స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయాలని, సోర్స్ సర్టిఫికెట్లు లైసెన్స్‌లో అమెండ్మెంట్ చేయించుకుని అమ్మకాలు జరపాలని, ప్రతి రైతుకు రైతు సంతకం తీసుకుని బిల్లు ఇవ్వాలని తెలియచేశారు. గరిష్ట చిల్లర ధరకు మించి ఎరువులు అమ్మినా, స్టాక్ ఉన్నా కూడా లేదని కృత్రిమ కొరత సృష్టించినా, వ్యవసాయ అవసరాలకు కాకుండా పారిశ్రామిక సబ్సిడీ ఉన్న ఎరువులు అమ్మినా సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బార్లు కేటాయింపునకు స్పందన కరువు

మరోమారు నూతన నోటిఫికేషన్ జారీ చేస్తారని తెలిపారు. గీత కార్మికుల కేటగిరీలో గుర్తించిన 10 బార్లకు గాను అన్ని బార్లకు కలిపి 104 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా గెజిట్ నెంబర్లు 6,7 లకు 13 చొప్పున , అత్యల్పంగా గెజిట్ నెం. 10 బార్ కొండపల్లికి 6 అప్లికేషన్స్ వచ్చాయని తెలిపారు. గీత కార్మికులకు కూడా గెజిట్ సీరియల్ నెంబరు ప్రకారం ఎన్టీఆర్ కలెక్టర్ పారదర్శకంగా లాటరీ తీసి విజేతలకు బార్లను కేటాయించారని తెలిపారు. 10 బార్లకు లాటరీ ద్వారానే మరో ఇద్దరు వ్యక్తులను రిజర్వుడ్ 1 మరియు రిజర్వుడ్ 2 గా నిర్ణయించడం జరిగిందన్నారు. బార్లు పొందుకున్న దరఖాస్తుదారులు నిర్ణయించిన సంవత్సరానికి లైసెన్సు ఫీజులో 6వ వంతును చెల్లించవలసి ఉంటుందన్నారు. బార్లు కేటాయించిన రోజునే ప్రభుత్వానికి చలానా రూపంలో చెల్లించాలని సెప్టెంబర్ 1వ తేదీ నుండి నూతన బార్ విధానం అమలులోకి వస్తుందని తెలిపారు.

ఎరువుల షాపుల్లో కలెక్టర్, ఎస్పీ తనిఖీలు

తప్పనిసరిగా ఉండాలని, ఎరువులను అధిక ధరలకు విక్రయించిన, ఇతర రాష్ట్రాలకు అమ్మకం జరిపిన సంబంధిత డీలర్‌పై ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకొనడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు హెచ్చరించారు. ఎరువులు, పురుగుమందుల అమ్మకాలలో వ్యాపారులు ఎలాంటి అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు హెచ్చరించారు.

ఆకట్టుకున్న రేలా రేలా జానపద నృత్య ప్రదర్శన

విశాలాంధ్ర-తాడేపల్లి : ఐటీ అండ్ ఎలక్ట్రానిక్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని బైపాస్ రోడ్‌లోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, హంస అవార్డు గ్రహీత కళారత్న కళా పోషకులు కోమటి జయరాం సారథ్యంలో టీడీపీ తాడేపల్లి పట్టణ రూరల్ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, దాసరి కృష్ణ, టీడీపీ ప్రాతూరు గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాసరావు, కోగంటి వెంకటేశ్వరరావు, గొర్ల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విజయవాడ దామోదర గణపతి రావు బృందం వారిచే రేలా రేలా జానపద నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. కోగంటి ప్రసాదు, ముమ్మడి సత్యనారాయణ, మొవ్వా నారాయణ, వెనిగండ్ల వేంకటేశ్వరరావు, పొగర్తి నాగేశ్వరరావు, అన్నెం కుసుమ, వేమూరి రవి, ప్రభంజన, మండవ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై గళమెత్తిన కౌన్సిలర్లు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మున్సిపల్ సమావేశంలో అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లే ప్రజా సమస్యలపై గళమెత్తారు. సమస్యలు పరిష్కారం కావడంలేదంటూ నిలదీశారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశంలో ఎజెండాలోని అంశాలు చదివిన అనంతరం పలువురు కౌన్సిలర్లు ప్రజా సమస్యలపై ప్రశ్నల వర్షం కురిపించారు. 37వ వార్డు కౌన్సిలర్ పాములపాటి శివకుమార్ మాట్లాడుతూ తన వార్డు పరిధిలో, పట్టణంలో జరుగుతున్న అనధికార కట్టడాల గురించి ప్రస్తావించారు. అధికారులు నోటీసులు ఇచ్చినా కూడా కట్టడాలు ఎందుకు ఆగడం లేదు..? అనధికార కట్టడాలకు సెట్ బ్యాక్స్ ఎందుకు లేవు.. ఆ విధంగా నిర్మాణాలు చేస్తుంటే మీరు ఏమి చేస్తున్నారని భవ నాలకు అనుమతులు ఎలా ఇస్తున్నారనీ నిలదీ శారు. పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ పట్టణంలో ఆక్రమణలు తొలగింపు అంటే గుర్తుకు వచ్చేది కేబీ రోడ్డు ఎన్.ఆర్.టి. సెంటర్ మాత్రమేనా ఇంకా పట్టణంలో ఎక్కడ ఆక్ర మణలు లేవా వాటిని తొలగించరా..? కేవలం కేబి రోడ్, ఎన్.ఆర్ .టి.సెంటర్ వంటి కొన్ని ప్రాంతాల్లో మాత్రమే ఆక్రమణలు తొలగించారని, మిగతా చోట్ల వదిలేశారని విమర్శించారు. గాంధీ పార్క్ వద్ద, అలాగే గడియార స్తంభం సెంటర్ వద్ద పెద్ద పెద్ద గుంతలు ఉన్నాయని, వాటిని పూడ్చేందుకు ఐదు నుంచి పది లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. ఎనిమిదో వార్డు కౌన్సిలర్ కొత్త కుమారి మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్లుగా కొన్ని అభివృద్ధి పనులు వార్డు పరిధిలో చేయాలని పలుమార్లు కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చినా... ఎటు వంటి అభివృద్ధి పనులు జరగలేదని అధికారుల దృష్టికి తెచ్చారు. మునిసిపల్ డిఈఈ అబ్దుల్ రహీం మాట్లాడుతూ టెండర్ల ప్రక్రియలో ఉన్నాయని, మిగి లిన పనులకు టెండర్లు పిలవడం జరుగుతుందని వెంటనే పనులు కూడా చేపడతామని తెలిపారు.

జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహ కమిటీ పనితీరుపై సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశము శనివారం జరిగినది. ఈ సమావేశములో కమిటీ సమన్వయకర్త జిల్లా పరిశ్రమల అధికారి జి.కృష్ణారావు కమిటీకి తొమ్మిది అంశాలపై ఎజెండాను వివరించారు. ఇందులో భాగముగా సింగల్ డెస్క్ దరఖాస్తుల వివరములు, ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకము, ప్రధాన మంత్రి విశ్వ కర్మ యోజన, పరిశ్రమల రాయితీలు, కొండవీడు గ్రామము, ఎడ్లపాడు మండలములో ఆర్య ధాతు నానో టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ద్వారా ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ వారిచే వచ్చిన ప్రతిపాదన ప్రస్తుత పరిస్థితిని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబుకి వివరించారు. ఈ సమావేశములో జోనల్ మేనేజర్, ఏపీఐఐసీ, డాక్టర్ ఎం.ఎల్ నరసింహారావు చిలకలూరిపేట, గురజాల మండలాలలో ఎంఎస్ఎంఈ పార్కుల స్థాపనకు భూమి సమీకరణకు అభ్యర్థించారు. ఈ అభ్యర్థనను జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సానుకూలముగా స్పందించారు. తదుపరి సమీక్షలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అన్నీ ఎజెండా అంశాలను సమర్ధవంతముగా అమలుచేయాలని దిశానిర్దేశము చేశారు. జిల్లాలోని బ్యాంకులతో ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకము, ప్రధాన మంత్రి విశ్వ కర్మ యోజన, ఇతర ప్రభుత్వ పథకాలకు ఆర్థిక చేయూతపై ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించారు. ఈ సమావేశములో వివిధ శాఖల అధికారులు, ఇండస్ట్రియల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. జిల్లా పరిశ్రమల అధికారి జి.కృష్ణారావు, ప్లానింగ్ ఆఫీసర్, పల్నాడు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ జి.సుబ్బారెడ్డి, కమర్షియల్ టాక్సెస్ ఆఫీసర్, నరసరావుపేట, కె.రామలింగయ్య, బ్రాంచ్ మేనేజర్, ఏపీఎస్ఎఫ్‌సీ పి.వెంకయ్య, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పి.రాజు, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కె.సుమంత్, డిస్ట్రిక్ట్ ఇన్‌ఛార్జి, ఏపీకేవీఐబీ ఏ.బాల సుబ్రమణ్యం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపీసీపీడీసీఎల్ బి.ఎలమంద తదితరులు పాల్గొన్నారు.

జీఎస్ఆర్‌టీ క్వాటర్స్ వెల్ఫేర్ యూత్ ఆధ్వర్యంలో గణపతి మహోత్సవాలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్థానిక వల్లూరివారితోట 6వ లైనులోని జీఎస్ఆర్‌టీ క్వాటర్స్ వెల్ఫేర్ యూత్ ఆధ్వర్యంలో 3వ గణపతి మహోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సరస్వతీ పూజ, ఉట్టి కొట్టే కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను కనువిందు చేశాయి. ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులు మాట్లాడుతూ గణపతి భక్తుల సహకారంతో గత మూడు సంవత్సరాలుగా ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఆదివారం భారీ ఊరేగింపు కార్యక్రమం, లడ్డు వేలంపాట జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ యూత్ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

సీఎంకు ధన్యవాదాలు తెలిపిన ఏపీ టైలర్స్ కార్మికులు

విశాలాంధ్ర-పొన్నూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీఓ నంబర్ 163 ద్వారా టైలర్స్ ఫెడరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా టైలర్స్ ఫెడరేషన్ అభివృద్ధి కోసం టైలర్స్ గుర్తింపు కోసం చైర్మన్‌గా నియమించినందుకు ఏపీ టైలర్స్ కార్మికులు తరపున పొన్నూరు ప్రైమరీ టైలర్స్ కోఆపరేటివ్ సొసైటీ షేక్ అమీర్ జానీ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతులు చేకూరే విధంగా శ్రమిస్తారని ప్రభుత్వ పెద్దల అభిప్రాయాన్ని రాష్ట్ర టైలర్స్ కార్మిక వ్యవస్థలో అనాదిగా జీవిస్తున్న వారు గుర్తింపు పొందుతామనే అభిప్రాయానికి భిన్నంగా చైర్మన్ వ్యవహరిస్తున్నారు. టైలర్స్ ఫెడరేషన్ డెవలప్‌మెంట్ చేసేందుకు నియమితులైన చైర్మన్ అనుసరిస్తున్న విధానాలను పరిశీలించి టైలర్స్ కార్మిక వ్యవస్థలో జీవిస్తున్న వృత్తిదారులుగా గుర్తింపు పొందేవిధంగా ఫెడరేషన్ డెవలప్‌మెంట్ ప్రక్రియను పరిశీలన చేయాలని కోరుతున్నట్లు చీఫ్ ప్రమోటర్ షేక్ అమీర్ జానీ అన్నారు.

గందరగోళంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-తెనాలి : మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం గందరగోళంగా సాగింది. పట్టణంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులపై కౌన్సిలర్లు ఏక రువు పెట్టారు. తెనాలి మున్సిపల్ కౌన్సిల్ హాలులో శనివారం సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షత వహించారు. టిడిపి కౌన్సిలర్ తాడిబోయిన బ్రహ్మేశ్వరరావు మాట్లాడుతూ గంగానమ్మ తల్లి గుడి వద్ద రోడ్డు ఎందుకు నిర్మించడం లేదని ప్రశ్నించారు. రోడ్డు పల్లంలో ఉండటం వల్ల చిన్న పాటి వర్షానికే నీరు నిలిచిపోతుందని, వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వలపై ర్యాంప్‌లు ఉండటం వల్ల వృద్ధులు పేరుకుపోయి పారుదలేక ఇబ్బందులు ఏర్పడ్డాయని మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్ తెలిపారు. టిడిపి కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి మాట్లాడుతూ ఎంత కౌన్సిలర్లకు గౌరవం ఇవ్వడం లేదని వెంటనే డిఎంఈకి సరెండర్ చేయాలని కోరారు. కౌన్సిల్ ఆమోదించిన పనులు ఎందుకు అడ్డుకుంటున్నారని చైర్‌పర్సన్ రాధిక అధికారులను నిలదీశారు. వెంటనే రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని ఆదేశించారు. అక్రమ భవన నిర్మాణాలను ఆపేయండి, తెనాలి పట్టణంలో యథే చ్ఛగా అక్రమ భవన నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిని టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని వైఎస్సార్ సిపి కౌన్సిలర్ మట్లపూడి సంధ్యారాణి ప్రశ్నించారు. ఏడాది నుండి పట్టణంలో 4,5 అంతస్తుల నిర్మాణాలు ఆపిన అధికారులు ఇప్పుడు కొందరికే ఎందుకు అను మతులు ఇస్తున్నారని వైఎస్సార్ సిపి కౌన్సిలర్లు మొఘల్ అహ్మద్ బేగ్, ఆవుల కోటయ్య, షేక్ దుబా య్‌బాబు ప్రశ్నించారు. చైర్‌పర్సన్‌కు మద్దతుగా వైఎస్సార్ సిపి కౌన్సిలర్లు నిలచి కూటమి ప్రభు త్వంపై విమర్శలు చేశారు. చైర్‌పర్సన్ సమావేశాన్ని కొద్దిసేపు వాయిదా వేశారు. అనంతరం జరిగిన సమావేశంలో అజెండాలోని మొదటి అంశం చదవడం పూర్తికాగానే టిడిపి కౌన్సిలర్ దేసు యుగంధర్ మాట్లాడుతూ రణరంగచౌక్‌లో జరిగిన అమరవీరుల సంస్మరణ సభకు రూ.4లక్షలు దేనికి ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఖర్చు చేసేది రూ.1లక్ష బిల్లులు మాత్రం రూ.4 లక్షలకు ఎలా పెడతారని కౌన్సిలర్లు గోగిరెడ్డి మానసారెడ్డి, బ్రహ్మేశ్వరరావులు ప్రశ్నించారు. దీనిపై విచారణ జరుపుతామని చైర్‌పర్సన్ హామీ ఇవ్వడంతో శాంతించారు. తన వార్డులో గుంతలు కూడా పూడ్చడం లేదని కోమరబత్తిని జయపాల్, వార్డులో అభివృద్ధి పనులు చేయించాలని షేక్ ఇస్మాయేల్, కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అదు సుమల్లి వెంకటేశ్వరరావు, దాసరి వసంతరావులు కోరారు. అనంతరం అజెండాలోని అన్ని అంశాలు ఆమోదిస్తున్నట్లు చైర్‌పర్సన్ రాధిక ప్రకటించి సమావేశాన్ని ముగించారు. సమావేశంలో ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఎం.వి. లక్ష్మీపతిరావు, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రతి ఒక్క పౌరుడికి వారి వారి విధులతో పాటు చట్టాల మీద కూడా అవగాహన కలిగివుండటం మన నైతిక బాధ్యత అని, ప్రభుత్వ పథకాలతో పాటుగా కష్టపడి పని చేసే తత్త్వం ప్రతి ఒక్కరికి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి.సాయి కల్యాణ చక్రవర్తి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని శంకర్ హాల్‌లో నల్సా పథకాలైన పేదరిక నిర్మూలనకు సమర్థవంతమైన అమలు పథకం 2015, మానసిక రోగులకు న్యాయ సేవలు, వికలాంగులకు అమలు పథకం 2015 పై న్యూ మాడ్యూల్ లీగల్ క్యాంపును ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థల పథకాల యొక్క ముఖ్య ఉద్దేశం మహిళలకు, పిల్లలకు, మద్యం, మత్తుకు బానిసలైన వారికి, అణగారిన వర్గాల వారికి మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా లేని వారికి న్యాయ సహాయం అందించడమని, ప్రజలకు అవహగానా లోపం వల్ల పథకాల లబ్ధిని పొందలేకపోతున్నారని తెలిపారు. అర్హత కలిగిన వారికి ఫ్రీగా లీగల్ ఎయిడ్, పరిష్కరించదగ్గ అన్ని కేసులలో లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకొని సత్వరమే న్యాయం పొందవచ్చని తెలిపారు. నాల్గవ అదనపు జిల్లా జడ్జి స్పెషల్ ట్రయిల్ అఫ్ ఎస్సీ,ఎస్టీ ఆక్ట్ శరత్ బాబు మాట్లాడుతూ నల్సా పథకాలను అణగారిన వర్గాలకు చేయూతనివ్వాలని రూపొందించారని, ఉన్నతి స్కీం ద్వారా 108 మంది సామజిక వర్గాల వారికి లబ్ది పొందే అవకాశం ఉందని తెలిపారు. ఒకటవ అదనపు జిల్లా జడ్జి వీఏఎల్ సత్యవతి మాట్లాడుతూ అణగారిన సామజిక వర్గాల వారికి నల్సా పథకాలపై అవగాహన లేక వారికి ఆర్థికపరమైన, న్యాయ పరమైన సహాయం అందటం లేదని ప్రజల్లో పథకాలపట్ల సరైన అవగాహన ముఖ్యమని తెలిపారు. ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ లోక్ అదాలత్ ద్వారా సత్వర కేసుల పరిష్కారం, బాధితుల పరిహార స్కీం, వికలాంగులకు, శారీరక మానసిక లోపలున్న వారికి అందే న్యాయ సహాయాలు గురించి వివరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్ మాట్లాడుతూ సామజిక న్యాయం, సమానత్వం పై, బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం, పేదరికాన్ని నిర్మూలించే పలు ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. డీఆర్డీఏ పీడీ విజయ లక్ష్మి ప్రభుత్వం తరపున మహిళలకు సామజిక బలహీన వర్గాల ప్రజలకు ఎలాంటి పథకాలు ఉన్నాయో వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఖాజావలి, జిల్లా విభిన్న ప్రతిభావంతులు శాఖ ఇన్చార్జి ఏడి దుర్గాబాయి, బార్ ప్రెసిడెంట్ వై.శివ సూర్యనారాయణ, జిల్లా అధికారులు, లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ వారు, ప్యానెల్ అడ్వొకేట్లు, పారా లీగల్ వాలంటీర్స్, మీడియేషన్ అడ్వొకేట్లు పాల్గొన్నారు.

పేదలకు వరంగా సీఎం సహాయనిధి

విశాలాంధ్ర-మంగళగిరి : ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంగా మారిందని రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు అన్నారు. శనివారం పట్టణంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. కుప్పురావుకాలనీ చెందిన ఆకురాతి నాగరత్నంకు రూ.18 వేలు, వీవర్స్‌కాలనీకి చెందిన పాలమర్తి ప్రవళికకు రూ.30,786లు, బ్యాంకు కాలనీకి చెందిన సయ్యద్ ముంతాజ్‌కు రూ.28,795ల విలువైన చెక్కులు అందజేశారు. మంగళగిరి పట్టణ ఉపాధ్య క్షురాలు వాసా పద్మ, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, వంగర పెద్ద లక్ష్మయ్య, బట్టు చిదానంద శాస్త్రి, బట్టు వెంకటేశ్వరావు, షేక్ కరీ ముల్లా, షేక్ నాగూర్(బచ్చా), జొన్నాదుల నాగమల్లేశ్వరరావు, గద్దె శ్రీమన్నారాయణ, గోలిబాబురావు బండారు సీతారామయ్య పాల్గొన్నారు.

ఎల్వోసీ చెక్కు అందజేత

విశాలాంధ్ర-దుగ్గిరాల: అనారోగ్యంతో బాధపడుతున్న దుగ్గిరాలకు చెందిన బెజ్జం వర్షితకు మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.8లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ) మంజూరైంది. బాధితురాలి ఇంటికి వెళ్లి శనివారం కుటుంబసభ్యులకు చెక్కును అందజేశారు. లోకేష్‌కు వర్షిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు కేసంనేని శ్రీ అనిత,దుగ్గిరాల మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ రాణి, గ్రామ పార్టీ అధ్యక్షులు కాకా బాబు, గద్దె వాసు,పర్వతనేని హర్షవర్ధన్, జున్ను ఖాన్ పఠాన్, నక్క చిరంజీవి, నాయుడు బాబురావు పాల్గొన్నారు.

గణనాధుని ఉత్సవాల్లో జవ్వాది కిరణ్‌చంద్

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ గణనాథుని ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. పెదవడ్లపూడి గ్రామంలోని కొత్తపాలెం పుట్ట వద్ద శ్రీ నాగేంద్ర ఆర్ట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న జవ్వాది కిరణ్‌చంద్ గణనాధుని ఆశీర్వాదాలు పొందారు. అనంతరం రైల్వే స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం నుంచి ఊరేగింపు కార్యక్రమం ప్రారంభమైంది. గజమాల, నృత్యబృందాలు, భజన బృందాలతో ఊరేగింపు రంగురంగుల వాతావరణంలో సాగింది. భక్తుల భక్తిగీతాల మధ్య, భక్తులు గణపతిబప్పా మోర్యా అంటూ గ్రామం అంతా మార్మోగింది. ఈ ఊరేగింపులో కూడా జవ్వాది కిరణ్‌చంద్ భక్తులతో కలిసి నడిచి ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాధుని ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని అన్నారు. సమాజంలో ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనేలా ఇలాంటి ఉత్సవాలు ఎంతో తోడ్పడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాధుని ఆశీస్సులు అందుకున్నారు.

విజయవాడకు తరలి వెళ్లిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర -గుంటూరు వైద్యం : విజయవాడలో శనివారం జరిగిన సంచార జాతుల విముక్తి దినోత్సవ మహాసభకు గుంటూరు జిల్లా బిజెపి అధ్యక్షులు చెరుకూరి తిరుపతరావు ఆధ్వర్యంలో గుంటూరు నుండి పెద్ద ఎత్తున నాయకులు తరలి వెళ్లారు. గుంటూరు నుండి తరలి వెళ్లిన బస్సుకు గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఉమాశంకర్, జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ, జోసు సత్యనారాయణ, తోట శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సురేష్ జైన్, ఓబీసీ నాయకులు పాలపాటి రవి, చెంచు సామాజిక సామాజిక నాయకులు చెంచు సామాజిక నాయకులు, సంచార జాతి నాయకులు పాల్గొన్నారు.

అమరావతి భూ సమీకరణ పథకంపై సమీక్ష

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో శనివారం సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో అమరావతి భూ సమీకరణ పథకంలో రైతుల నుండి సేకరించిన అసైన్ మెంట్ ల్యాండ్ దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్‌లో గల ఇతర అంశములపై చర్చించి సంబంధిత అధికారులకు కమిషనర్ కె.కన్నబాబు పలు సూచనలు ఇచ్చారు. ఈ సమీక్షలో గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాసరావు, సీఆర్డీఏ యూనిట్ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, సంబంధిత మండల తాహసీల్దార్లు పాల్గొన్నారు.

బాధితులకు చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-పొన్నూరు : లబ్ధిదారులకు శనివారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ చింతలపూడిలోని ఆయన స్వగృహంలో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. వీటిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు. అడిగిన వెంటనే తమకు మంజూరు చేసిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

తెలుగు యువత ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర-తుళ్లూరు : తుళ్లూరులో మండల తెలుగు యువత ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమం శనివారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయకుడికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా జరిగిన లడ్డూ వేలంలో రూ.1,32,000కి సాయి ప్రవీణ్ అనే ఒక భక్తుడు లడ్డూను దక్కించుకున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించగా, పూణే నుంచి వచ్చిన చత్రపతి శివాజీ మహారాజ్ బ్యాండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు

విశాలాంధ్ర-పెదకాకాని : నేషనల్ హైవేపై జరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా శనివారం అడిషనల్ ఎస్పీ జీవీ రమణమూర్తి ప్రమాదాలకు గురిఅవుతున్న ప్రదేశాలను గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులతో మాట్లాడారు. గుంటూరు నుంచి విజయవాడ వెళ్లు బస్సులు, కార్లు యూటర్న్ తీసుకోకుండా పెదకాకానిలో గుండా జాతీయ రహదారిపైకి వెళ్లాలని, విజయవాడ నుంచి గుంటూరుకు వచ్చు వాహనాలు అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వద్ద క్రిందకు దిగి గుంటూరుకు వెళ్లే విధంగా దిశా నిర్దేశం చేయబోతున్నామని అన్నారు. పెదకాకాని సీఐ టీపీ నారాయణస్వామి, డీసీఆర్బీ సీఐ బిలాలుద్దీన్, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వి.విజయసారథి, ఎస్సై డి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్య పన్నుల వసూళ్లలో శాంతారామ్ కృషి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: శాంతారామ్ తన సర్వీసులో ఉన్నతాధికారుల పట్ల క్రమశిక్షణతో వ్యవహరించి పన్ను వసూళ్లలో ఎంతో కృషి చేశారని గుంటూరు నెంబర్ - 1 డివిజన్ జాయింట్ కమిషనర్ గీతా మాధురి అన్నారు. శనివారం స్థానిక గీతా రెసిడెన్సి హొటల్లో జరిగిన డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ శాంతారామ్ పదవీ విరమణ సన్మాన సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ శాంతారాం 33యేళ్ల పాటు వాణిజ్య పన్నుల శాఖలో ఎంతో సేవలందించారని, పదవీ విరమణ అనంతరం జీవితంలో తనకి ఇష్టమైన ప్రవృత్తిలో సుఖ సంతోషాలతో గడపాలని అభిలాషించారు. గుంటూరు-2 డివిజన్ జాయింట్ కమిషనర్ జాన్ స్టీఫెన్సన్ మాట్లాడుతూ శాంతారామ్ చిత్తశుద్ధితో సేవలందించి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారని కొనియాడారు. అనంతరం శాంతారామ్ ను పుష్పగుచ్చాలు, శాలువాలు.. పూలదండలతో ఘనంగా సత్కరించారు. తనను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి శాంతారామ్ కృతజ్ఞతలు తెలియజేశారు. డిప్యూటీ కమిషనర్లు పి.శ్రీనివాసరావు, జి.మురళీకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్లు మల్లికార్జునరావు, కృష్ణవేణి, ముత్యాలరావు, రంగయ్య, ఆర్.అనసూయ, ప్రముఖ ఆడిటర్లు రామరాజు శ్రీనివాసరావు, దామచర్ల శ్రీనివాసరావు, ఫణి రాజ్ కుమార్, సాంబశివరావు, ఉద్యోగ సంఘ నాయకులు సయ్యద్ జానీబాషా, డివి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 413/2024

బిట్వీన్ :
మొగిలి వేణు ....వాది
మరియు
1)పసారి శ్రీనివాస సింగ్, S/o. రామ్ సింగ్, 2) పసారి దుర్గా ప్రసాద్ సింగ్, S/o. రామ్ సింగ్, ఇద్దరి నివాసం: డోర్.నెం.8-6-6, బాలాజీ రావ్ పేట, తెనాలి, గుంటూరు జిల్లా. ....ప్రతివాదులు

పై నెంబరు దావాలో కోర్టువారు పంపుచున్న నోటీసులను ప్రతివాదులు అయిన మీరు బుద్ధిపూర్వకంగా త్రిప్పి పంపుచున్నందున కోర్టు వారు మీకు / ప్రతివాదులకు పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసును ఆర్డరు వేసినారు. కావున **ది.18-09-2025**న ఉ॥గం॥**10-30**ని॥లకు పై కోర్టు నందు స్వయంగా కాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపవలెను. లేనియెడల పై దావా మీకు పరోక్షంగా తీర్మానించబడును.
వాయిదా తేది. 18-09-2025

ఎ.పి. పూర్ణా రెడ్డి, నిఖిల్ యస్.బి.,
వాది తరుపు అడ్వకేట్స్, తెనాలి, సెల్: 9866621439

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 495/2024

బిట్వీన్ :
పూలా నాగరాజు ....వాది
మరియు
మిరిమంపల్లి స్వాతి, W/o. కూరపాటి పద్మకాంత్, R/o.2-34-1, 2వ ఫ్లోర్, నరేంద్ర కాలనీ, నందులపేట, తెనాలి. ....ప్రతివాది

పై నెంబరు దావాలో కోర్టువారు పంపుచున్న నోటీసులను ప్రతివాది అయిన మీరు బుద్ధిపూర్వకంగా త్రిప్పి పంపుచున్నందున కోర్టు వారు మీకు / ప్రతివాదికి పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసును ఆర్డరు వేసినారు. కావున **ది.10-09-2025**న ఉ॥గం॥**10-30**ని॥లకు పై కోర్టు నందు స్వయంగా కాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపవలెను. లేనియెడల పై దావా మీకు పరోక్షంగా తీర్మానించబడును.
వాయిదా తేది. 10-09-2025

ఎ.పి. పూర్ణా రెడ్డి, నిఖిల్ యస్.బి.,
వాది తరుపు అడ్వకేట్స్, తెనాలి, సెల్: 9866621439

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 134/2020

బిట్వీన్ :
గెద్దాడ మురళి ....వాది
మరియు
పులివర్తి హరిబాబు, S/o. నాగభూషణం, R/o. కొత్తపేట, గుంటూరు, గుంటూరుజిల్లా.
....ప్రతివాది

పై నెంబరు దావాలో కోర్టువారు పంపుచున్న నోటీసులను ప్రతివాది అయిన మీరు బుద్ధిపూర్వకంగా త్రిప్పిపంపుచున్నందున కోర్టు వారు మీకు/ప్రతివాదికి పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసును ఆర్డరు వేసినారు. కావున **ది.10-09-2025**న ఉ॥గం॥**10-30**ని॥లకు పై కోర్టు నందు స్వయంగా కాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపవలెను. లేని యెడల పై దావా మీకు పరోక్షంగా తీర్మానించబడును.
వాయిదా తేది. 10-09-2025

ఎ.పి. పూర్ణా రెడ్డి, నిఖిల్ యస్.బి.,
వాది తరుపు అడ్వకేట్స్, తెనాలి, సెల్: 9866621439

కార్మికులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటో సచివాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి చైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మ అధ్యక్షత వహించారు. కౌన్సిలర్ షేక్ షరీఫ్ మాట్లాడుతూ కార్మికులపై కక్ష సాధింపు చర్యలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నాగులేరుపై చెక్ డ్యాంలతో పాటు లోలెవెల్ చప్టాలను కూడా నిర్మించాలని కోరారు. నీటి కుళాయిల డిపాజిట్లు మొత్తాన్ని తగ్గించాలన్నారు. కౌన్సిలర్లు మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న సమస్యలను ప్రస్తావిస్తూ వాటిని పరిష్కరించాలని కోరారు. వీటిపై కమిషనరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కౌన్సిల్‌లో లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-రొంపిచర్ల : గ్రామాల్లో గల ఎరువుల దుకాణాలను శనివారం మండల స్పెషల్ ఆఫీసర్, అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ జిల్లా అధికారి కేవీఎన్ ఉపేంద్ర కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా దుకాణాల్లో ఉన్న ఎరువులను నిశితంగా పరిశీలించారు. పరిశీలించిన ఎరువులు ఈ-పాస్, ఫిజికల్ గ్రౌండ్ బ్యాలెన్స్ టాలీ అయిందీ లేనిదీ చెక్ చేశారు. రైతులకు అమ్మిన ఎరువుల బిల్లులు పరిశీలించారు. రైతులందరికీ అవసరం మేరకు ఎరువులు కొరత లేకుండా సరఫరా చేయాలని సూచించారు. అదేవిధంగా రైతులు కూడా అవసరం మేరకు ఎరువులు వినియోగించాలని అన్నారు. మండల వ్యవసాయ అధికారిణి శివలలిత, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : సమాజంలో ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయాలని జిల్లా అంధత్వ నివారణ సొసైటీ అధికారి డాక్టర్ అలా భువనేశ్వరీ కోరారు. శనివారం కేసానపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ప్రిన్సిపాల్ తోట అరుణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ భువనేశ్వరీ మాట్లాడుతూ ప్రజలు తమ నేత్రాల ఆరోగ్యంపై మరింత అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతిఒక్కరూ తమ రెండు కళ్ళను సంరక్షించుకుంటూ తమ మరణానంతరం ఇతరులకు ఉపయోగపడే విధంగా నేత్రదానం చేయాలని కోరారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ సదస్సులో పీహెచ్‌సీ డాక్టర్ సుల్తానా, ఆంజనేయులు, విస్తరణాధికారి పట్టాభి, సూపర్‌వైజర్లు లక్ష్మయ్య, సరస్వతీ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోగులకు సీఎంఆర్ఎఫ్ సహాయం

విశాలాంధ్ర-కారంపూడి: చింతపల్లి గ్రామానికి చెందిన ముచ్చర్ల నాగేశ్వరరావు, నరమాలపాడుకు చెందిన మద్దిరెడ్డి నాగిరెడ్డి అనారోగ్యానికి గురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. వారి చికిత్స ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం లభించింది. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సహకారంతో ఈ నిధి ఆమోదం పొందగా, శనివారం మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ల సురేష్ యాదవ్, ముచ్చర్ల నాగేశ్వరరావుకు రూ 78,000, మద్దిరెడ్డి నాగిరెడ్డికి రూ 25,000 చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా గోళ్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవని లాంటిదని, కష్టకాలంలో ఈ నిధి ఎంతో ఉపయుక్తం అవుతోందన్నారు. ఆ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల టీడీపీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, మునుగోటి సత్యం పాల్గొన్నారు.

గణనాధునికి విద్యుత్ ఉద్యోగుల పూజలు

విశాలాంధ్ర-దాచేపల్లి : వినాయక చవితి వేడుకల్లో భాగంగా విద్యుత్ ఉప కేంద్రంలో ఏర్పాటు చేసిన గణనాధునికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుగా పొందుగల కృష్ణానదికి తీసుకెళ్ళి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఏఏఓ సందీప్ కుమార్, డీఈఈ వీరేశ్వరరావు, ఏఈలు భగవాన్, దండా నాగేశ్వరరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

పేదల కంటి వైద్యానికి అండగా

శివశక్తి ఫౌండేషన్, శంకర కంటి ఆస్పత్రి

కంటి అద్దాల పంపిణీలో జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : పేదల కంటి వైద్యానికి శంకర్ కంటి ఆస్పత్రిలో కలిసి శివశక్తి ఫౌండేషన్ తరపున అందిస్తున్న సేవలు ఎంతో సంతృప్తిని ఇస్తున్నాయని చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. 1998లో శివశక్తి ఫౌండేషన్ ప్రారంభించి మొదలు 28ఏళ్లుగా ఇలా పేదలకు కంటి ఆపరేషన్లు, విద్యార్థులకు ఉపకార వేతనాల రూపంలో ఎన్నో విధాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తన కుమారుడు, మనవడి హయాంలో కూడా నిరంతరాయంగా అవి కొనసాగుతాయని తెలిపారు. వినుకొండలోని గంగినేని కల్యాణ మండపంలో శనివారం శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శంకర కంటి ఆస్పత్రి సౌజన్యంతో కంటి శుక్లాల శస్త్రచికిత్స చేయించుకున్న వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జీవీ ముఖ్య అతిథిగా పాల్గొని కళ్లజోళ్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పేదలకు సేవలు అందించడమే తన కర్తవ్యమన్నారు. శంకర నేత్ర వైద్యశాల ఎంతో విశిష్టమైన సేవలు అందిస్తోందని అందుకు ఆ బృందం మొత్తానికి అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. రాజకీయాల కోసం ఇవన్నీ చేయడం లేదన్న జీవీ తనను నియోజకవర్గ ప్రజలు 3 సార్లు అత్యధిక మెజార్టీతో గెలిపించి ఎంతో బాధ్యత ఇచ్చారని ఆ మేరకు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా చేస్తానని తెలిపారు. ఇటీవలే పీ-4లో భాగంగా స్థానికంగా 100 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. వాళ్లందర్నీ సాధికారిత బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి సీనియర్ నాయకులు పెమ్మసాని. నాగేశ్వరరావు, ఎన్. శ్రీనివాసరావు, ఆర్ వీరాంజనేయరెడ్డి, పల్లమీసాల దాసయ్య, బొంకూరి రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సమావేశంలో అభివృద్ధిపై చర్చ

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పట్టణంలో అభివృద్ధి పనుల ప్రతిపాదనలపై పురపాలక సంఘ సమావేశంలో చర్చించారు. పురపాలక చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైస్ చైర్మన్ ఉన్నం భారతితో పాటు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయాల్లో సిబ్బంది వద్ద వార్డు సభ్యులకు కనీస మర్యాద, గుర్తింపు లభించడం లేదని పలువురు వైసీపీ కౌన్సిలర్లు ఆరోపించారు. తమ వార్డుల పరిధిలో కుక్కలు, కోతుల బెడదను తొలగించాలని, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించటంలో అలసత్వం చూపుతున్నారని దానిపై అభ్యంతర వ్యక్తం చేస్తున్నట్లు పలువురు పేర్కొన్నారు. దీనిపై చైర్మన్ సుబ్బారావు స్పందిస్తూ సత్వరమే సచివాలయాల్లో ఎదురైన సమస్యను పరిష్కరిస్తామన్నారు. మలి విడత నిధులు మంజూరులో అవసరమైన వార్డుల్లో నిధులు కేటాయింపు జరుపుతామని హామీ ఇచ్చారు. ఆర్‌ఐ రంజిత్, ఆర్‌ఓ, మున్సిపల్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాల్లో ఎక్సైజ్ తనిఖీలు

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వున్న మద్యం దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వినుకొండ పట్టణంలోని ఆర్.కె.వైన్స్, సత్యభామ వైన్స్ మరియు శ్రీలక్ష్మి వైన్స్‌లను తనిఖీలు చేసి, మద్యంను రసాయనిక పరీక్షకు పంపి పరిశీలించే నిమిత్తం ఒక్కో మద్యం దుకాణం నుండి ఒక్కో మద్యం సీసాను సేకరించి, సీలు వేయడం జరిగింది. దీనికి ముందుగా మద్యం దుకాణాల్లోని మద్యం అమ్మకం ధరలను పరిశీలించే మద్యపాన వినియోగదారుల ద్వారా డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించడం జరిగింది. అలాగే వినుకొండ లోని ధాబాలలో మద్యపానం మీద తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వినుకొండ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజు ఇంచార్జి ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ. మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని, ఎం.ఆర్.పి. ధరలకు మద్యం విక్రయించాలని, సమయపాలన పాటించాలని,లేని యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరం అని తెలిపారు. వినుకొండ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సర్కిల్ పరిధి లో నాటు సారాయి, అక్రమ మద్యం, మాధక ద్రవ్యాలు మొదలగు నేరముల గురించి ఎలాంటి సమాచారం వున్నా తమకు జలపాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యం గా ఉంచడం జరుగుతుం దన్నారు. ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ సి హెచ్. వినీల మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా గణేష్ ఉత్సవాలు

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక ఏబీ ఎం కాంపౌండ్‌లో గణేష్ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ యూత్ మహిళల భక్తులు అరుణ, మల్లేశ్వరి, శిరీష, జానకి, మహేశ్వరి ఆధ్వర్యంలో పదేళ్లుగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భారీ వినాయకుని ఏర్పాటు చేసి పూజ అనంతరం వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. లగడపాటి అంజయ్య, తులవ శ్రీనివాసరావు, సాదినేని శ్రీనివాసరావు, వట్టి కొండ నరేష్, బింగి చెన్నయ్య, ఉలవ నాసరయ్య, లాయరు రామకోటేశ్వరరావు, ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు, వరగాని శివశంకర్ బాబు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

విశాలాంధ్ర - వినుకొండ : కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం వినుకొండ మండల పరిధిలోని విఠంరాజు పల్లి ఎస్సీ కాలనీలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం తహశీల్దార్ ఎం.సురేష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ కాలనీలో సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తేవాలని ఆయన కోరగా, తాగునీటికి ఉపయోగకరంగా లేని భావి శిథిలావస్థలో ఉందని, ఆ బావిని మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తేవాలని పలువురు కోరారు. దీంతో సంబంధిత అధికారులు భావిని మరమ్మతులు చేపట్టి తాగునీరు అందేలాగా చూడాలని పంచాయతీ అధికారులను తహశీల్దార్ ఆదేశించారు. అలాగే కాలనీలో ఎక్కడ మురుగునీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓ పిఆర్డి సుందర్ రెడ్డి, ఆర్ ఐ. శ్రీహరి, ఎస్సై స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

జాష్టి క్రిష్ణహరీష్ తండ్రి రంగారావు, సుభానినగర్, చిలకలూరిపేట మండలం మరియు గ్రామం నల్లపాడు సబ్‌రిజిస్ట్రార్ రిజిస్ట్రార్ కాబడిన దస్తావేజు 9099/2012 నంబర్ గల ఒరిజనల్ దస్తావేజులు నాదెండ్ల మండలం గణపవరంలో పోయినవి. దొరికినవారు తెలియ జేయగలరు. సెల్ నంబర్ 99663 55222.

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 55/2024

బిట్వీన్ :
మంచాల రత్నం ....వాది
ఎదిరి
తాళ్ళూరి వర కుమారి &ఇతరులు ....ప్రతివాదులు
టు:
డి1: తాళ్ళూరి వర కుమారి, W/o.లేటు జక్రయ్య
డి2: తాళ్ళూరి చైతన్య, W/o. రాజి పాలడుగు
డి3: తాళ్ళూరి నీలిమ, W/o.సునీల్ కుమార్ కనపర్తి
డి4: తాళ్ళూరి రవికిరణ్, S/o.లేటు జక్రయ్య
డి5: తాళ్ళూరి రవితేజ, S/o.లేటు జక్రయ్య. అందరి నివాసం: డోర్.నెం.20-36-21/1, లైబ్రరీ రోడ్డు, చినరావూరు, తెనాలి.

పై నెంబరు దావాలో మీకు శ్రీకోర్టు వారు మరియు పోస్టు ద్వారాను సమన్లు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తము శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు **ది.18-09-2025** తేదికి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉ॥గం॥10-30ని॥లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును. వాయిదా తేది. 18-09-2025

యన్. వెంకట మహేశ్వర రావు,
వాది తరుపు అడ్వకేట్, తెనాలి, సెల్: 9676158237

Notice

Before the Hon'ble Deputy Registrar of Chits:: Guntur
Dispute No.:73/2024

Between:
M/s.Kalpataruvu chits (india) pvt ltd., Rep.by its Foreman S.Dinesh Reddy, Authorized to Rep.by it's Branch Manager/Authorized signatory
- Disputant
And
Mamillapalli Peda Guru Swamy & 4 Others - Opponents
To
Opp. No-4: Kundeti Lakshmi Narayana, S/o. Seshaiah, Watchman, MBTS Polytechnic College,Nallapadu(PO), Guntur(DT) - 522 005.

Please take notice that the above dispute is filed against **opponent -4** of you and Others for Recovery of Chit amount and the same is posted to **Dt: 23-09-2025** for the appearance of you Before the Hon'ble Deputy Registrar of Chits , Guntur @ 10-30 AM. If you fail on that day the matter will be heard and decided Ex-party basis on the material available.

(By order of the Deputy Registrar of Chits,Guntur)
Order Date:26-08-2025
Hearing Date:23-09-2025

Kalyanam Krishna Murthy,
Advocate for Disputant,
Sitaram Nagar 5th line, Guntur.

8451 ఎన్టీఆర్ భరోసాపింఛన్లు విడుదల

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలంలోని 16 సచివాలయాలకు సెప్టెంబర్ 1వ తారీకు సోమవారం పంపిణీ చేసే ఆగస్టు నెల పెన్షన్ 8451 మందికి 3. కోట్ల 60 లక్షల 15 వేల రూపాయలు విడుదలయ్యా యి. ప్రభుత్వ నిబంధనలు అనుస రించి మంచానికే పరిమితమైన, దివ్యాంగుల పెన్షన్లు 370 మంది లబ్ధిదారులకు రద్దయ్యాయంటూ నోటీసులు జారీ చేసిన లబ్ధిదారులకు సైతం ఈ నెల పెన్షన్ ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు వచ్చి పంపిణీకి పెన్షన్ కేటాయించడంతో వారందరికి ఒకింత ఊరట లభించింది. ఆయా సచివాలయాల వెల్ఫేర్ అండ్ ఎడ్యు కేషన్ అసిస్టెంట్లు తమకు కేటాయిం చిన బ్యాంకుల ద్వారా పెన్షన్ సొమ్మును శనివారం డ్రా చేసి పంపిణీ చేసే సిబ్బందికి అందజేశారు. సచివాలయాల వారీగా కేటాయిం చిన పెన్షన్ వివరాలు అవురుపూడి సచివా లయానికి 396, అయ్యంకికి 492, భట్లపెనుమర్రుకు 524, చిన ముత్తేవికి 344, కాజ-1కు 663, కాజ-2కు 558, కోసూరు కు 888, కూచిపూడికి 588,మొవ్వ-1కి 466, మొవ్వ-2కు 378, మంత్రి పాలెంకి 350, నిడు మోలుకు 555, పెద ముత్తేవికి 591, పెద పూడికి 699, పెదసనగల్లుకు 509, వేములమడ సచివాలయానికి 456 పెన్షన్లు విడుదలయ్యాయి.

అక్రమ నిర్మాణాన్ని నిలిపివేత

విశాలాంధ్ర-కంచికచర్ల : ప్రభుత్వ భూమిలో నిర్మి స్తున్న అక్రమ నిర్మాణాన్ని రెవెన్యూ అధికారులు నిలిపివేశారు. కంచికచర్ల మండలం పరిటాల క్వారీల వద్ద ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా షెడ్‌ను నిర్మిస్తున్న వారిని అధికారులు శనివారం అడ్డుకున్నారు. వారి వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడం ఆర్ఐ విజయ్ అక్రమ కట్టడాలను నిరోధించారు. పూర్తిగా తొలగించడానికి 24 గంటల సమయం ఇచ్చారు. కాగా కేవలం గేదెల కోసం ఏర్పాటు చేస్తున్నామని, అధికారుల ఆదేశాలతో తొలగిస్తున్నామని నిర్మాణదారులు పేర్కొన్నారు.

దళిత సంఘాల ఆందోళన

- తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్ దగ్గర ఉద్రిక్తత

విశాలాంధ్ర-తోట్లవల్లూరు: దళిత యువకులను 10 గంటల పాటు నిర్భంధించి హింసించిన ఎస్సైని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం దళిత సంఘాలు తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగాయి. సంఘ నాయకులు చెప్పిన వివరాలు ప్రకారం ఏకమూరు గ్రామంలోని పుల్లేటి కాల్వ గట్టుపై వినాయక చవితి రోజు రాత్రి నలుగురు యువకులు కూర్చుని మాట్లాడుకుంటున్న సమయంలో అటుగా వెళుతున్న మరో బీసీవర్గాలకు చెందిన యువకుడు వారిని ఇక్కడ ఎందుకు కూర్చు న్నారని ప్రశ్నించాడు. దీంతో ఆ యువకుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ పరిస్థితిలో గ్రామ పెద్దలు కలగజేసుకుని సర్దిచెప్పి ఎవరి ఇళ్లకు వారిని పంపించేశారు. అనంతరం గ్రామపెద్దలు కొందరు తోట్లవల్లూరుపోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో పోలీసులు దళిత యువకుల్ని స్టేషన్‌కు తీసుకువెళ్లినట్లు అక్కడ భోజనంకూడా పెట్ట కుండా 10 గంటల పాటు హింసించినట్లు, దుర్భాష లాడి నట్టు వారుఆరోపించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి కూడా యువకులను హింసించడం దుర్భాషలాడటం చేసిన ఎస్ఐని సస్పెండ్ చేయాలంటూ సంఘం నాయ కులు డిమాండ్ చేశారు. ఒకానొక సమయంలో స్టేషన్ వద్ద తీవ్రఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.పోలీసు ఉన్నతా ధికారులు వచ్చేంతవరకు తాము స్టేషన్ విడిచి వెళ్ళమని, నిర్దిష్టమైన హామీ ఇస్తే గాని తాము ఆందోళన విరమించ మని ప్రజాపోరాట సమితి నాయకులు అవినాష్, వేమూరి కృష్ణబాబులు బైటాయించారు. అనంతరం పమిడిముక్కల సీఐ ఆందోళనకారులతో సంప్రదింపులు చేసి ఆందోళన విరమింపచేశారు. ఆందోళనకారులు ఉయ్యూరు ఆర్డీఓ ను కలిసి విజ్ఞాపన పత్రం అందించినట్లు తెలిసింది.

మర్చిపోయిన ప్రయాణికుడికి బ్యాగు అందజేత

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): రైలు లో బ్యాగు మర్చిపోయి రైలు దిగిపోయిన ప్రయా ణికుడికి తిరిగి అందజేసిన ఘటన విజయవాడ లో చోటుచేసుకుంది.విజయవాడ ప్రభుత్వ రైల్వే పోలీసు (జీఆర్పీ) సీఐ జె.వి రమణ తెలిపిన వివ రాల ప్రకారం సికింద్రాబాద్‌కు చెందిన రాఘ వేంద్ర ప్రజాపతి పెయింటింగ్ వర్క్ చేస్తుం టాడు. శుక్రవారం ఉదయం 5.30 గంటలకు లింగంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ నుంచి బయ లు దేరి ఉదయం 9.20 గంటలకు గుంటూరు స్టేషన్‌లో దిగాడు.అనంతరం చూసు కుంటే తనతో తెచ్చుకున్న బ్యాగును రైలులో మర్చిపోయినట్లు గుర్తించాడు. ఆ బ్యాగులో ఆయన వద్ద పనిచేస్తున్న వారికి జీతాలు చెల్లిం చేందుకు కావాల్సిన రూ. 1.50 లక్షల నగదు ఉంది. రైలు తరువాత విజయవాడ స్టేషన్‌లో ఆగనుండటంతో వెంటనే విజయవాడ జీఆర్పీ పోలీసులను ఫోన్ ద్వారా సంప్రదించి రైలు, బ్యాగు వివరాలు తెలియ జేశాడు. బాధితుడిని పిలిపించి జీఆర్పీ ఇన్స్పెక్టర్ జె.వి రమణ నగదును అప్పగించారు.

విశ్వబ్రాహ్మణులకు క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విశ్వ బ్రాహ్మణ కులస్తుల జన్మ హక్కు అయిన స్వర్ణకార కుల వృత్తిని మరొకరి కులవృత్తి అని మంత్రి నారా లోకేష్ ప్రకటించటం శోచనీయమని నేషనలిస్ట్ జనశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ సూరిబాబు అన్నారు. శనివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల మొదటి వారంలో మంగళగిరిలో జరిగిన చేనేత కార్మి కుల సభలో పద్మశాలి కులస్తులకు రెండు కులవృత్తులు ఉన్నాయని, ఒకటి చేనేత, రెండు స్వర్ణకార వృత్తి అని ప్రకటించారని తెలిపారు.అవగాహన రాహి త్యంతో మంత్రి నారా లోకేష్ చేసిన ప్రకటన విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళగిరి లో తనకు ఓటు వేసిన ఒక సామాజిక వర్గానికి మేలు చేయడం కోసం వేల సంవత్సరాల నుండి వారసత్వ సంపద అయిన స్వర్ణకార వృత్తిని వేరొకరి కి ప్రకటించడం బాధాకరమన్నారు. మంత్రి నారా లోకేష్ తక్షణం స్పందించి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేదంటే ఉద్యమ బాట పడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఐక్యవేదిక కో కన్వీనర్ కొమ్మూరు రమేష్ కుమార్, రాష్ట్ర నాయకులు గోకవరపు శ్రీనివాస్, నక్క చైతన్య, చెప్పాడా చందు, తదితరులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమానికి ఉద్యమాలు

విశాలాంధ్ర-గన్నవరం: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 2 శాతం రిజర్వేషన్లు నిర్ణయం చేయ డం వల్ల ఎటువంటి భయం అవసరం లేదని బీసీ సంఘం నాయకులు కృష్ణయ్య అన్నారు. శనివారం హైదరాబాద్ వెళ్ళేందుకు గన్నవరం విమానాశ్రయానికి వచ్చారు. ఈ సందర్భంగా 50 శాతం సీలింగ్ ఎత్తివేయటం శుభ పరిణామం బీసీల సంక్షేమం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు.

వైద్య శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర - ఘంటసాల : ఘంటసాల మండలం తాడేపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని టీడీపీ సీనియర్ నాయకుడు పరుచూరి సుభాష్ చంద్రబోస్ శని వారం ప్రారంభించారు. కూచిపూడికి చెందిన సిలికానాంధ్ర సంజీవని వైద్యాలయం, గ్రామ ప్రముఖులు, టీడీపీ నాయ కుడు పరుచూరి సుభాష్ చంద్రబోస్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ ఏ ఆర్ కే శివ ప్రసాద్(ఎమ్మెస్ జనరల్ సర్జరీ), డాక్టర్ లిల్లీపాల్ (ప్రసూతి స్త్రీల వైద్యభాగం), డాక్టర్ శ్వేత (దంత వైద్యులు), డాక్టర్ పవన్ కుమార్(ఆప్తమాలజిస్ట్) ఆధ్వర్యంలో రోగులకు ఉచి తంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఏవో జొన్నలగడ్డ హనుమకుమార్, హాస్పటల్ మేనేజర్ నిమ్మగడ్డ సత్య ప్రకాష్, యార్లగడ్డ వీరభద్రరావు, మొవ్వ శ్రీరామమూర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వినాయకుని సన్నిధిలో కుంకుమ పూజ

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం కూచిపూడి ఐదవ వార్డు(మిల్లు బజార్)లో మండపం ఏర్పాటుచేసి నిర్వ హిస్తున్న వినాయక చవితి వేడుకలలోమహిళలు (సువాసినిలు) కుం కుమ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద పూడి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ అర్చకులు మొవ్వ రామచంద్ర రావు మంత్రాలను చదవగా మహిళలు తొలిగా విఘ్నేశ్వర పూజ, అనంతరంసహస్ర కుంకుమ పూజను చేసుకున్నారు.

పాఠశాలకు క్రీడా పరికరాలు అందజేత

విశాలాంధ్ర-గంపలగూడెం: గంపలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు క్రీడాపరికరాలు అందించిన చిమట సురేష్ బాబు, నేష నల్ స్పోర్ట్స్ డే సందర్భంగా విద్యార్థులకు క్రీడా పరికరాలు వాలీబాల్ 2,షటిల్ బ్యాట్స్4, బాల్ బ్యాట్మి ం టన్ 5 సెట్లు, సాఫ్ట్ బాల్స్ 4,క్యారం కాయిన్స్ 4,స్కిప్పింగ్ రోప్స్ 5,మెసర్మెంట్ టేప్ 1,రింగ్స్4, త్రో బాల్స్ 2,వివిధ క్రీడా పరికరాలు పాఠశాల ఉపాధ్యా యులు చిమట.సురేష్ బాబు పాఠశాల విద్యార్థులకు అవసరమయిన 15,000 రూపాయలు విలువ కలిగిన క్రీడా పరికరాలు అందించుట జరిగింది.నిన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు సెలవు లో ఉండుట వలన శనివారం అందించారు.ఈ సందర్భంగా చిమట సురేష్ బాబు పాఠశాల ప్రధానోపాధ్యులు బి.శ్రీని వాసబాబు, మండల విద్యాశాఖ అధికారి పివిడిఎల్. నరసింహారావు, సిబ్బంది అభినందించారు.

విశాల్ మార్ట్‌లో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర-విజయ వాడ(క్రైం): విజయవాడ గుణదలలోని విశాల్ మార్ట్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఈఘటన విజయవాడ మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సాయ ంత్రం 6గంటల ప్రాంతంలో అండర్ గ్రౌండ్ పార్కింగ్ లిఫ్ట్ వద్ద షర్ట్‌సర్క్యూట్ వల్ల ఒక్కసారిగా మంటలు చెల రేగాయి. మార్ట్‌లో సిబ్బంది, కస్టమర్‌లు బయటకు పరు గులు తీశారు. మొదటి అంతస్తుకు మంటలు వ్యాపిం చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, మాచవరం పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఫైరింజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. కొన్ని సరుకులు పూర్తిగా కాలిపోయాయి. ఈ ఘటన పై మాచవరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-గన్నవరం : విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేత ఆదివారం ఉదయం 08:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీసిపిడిసి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు ఎమ్మార్వో ఆఫీస్ ఏరియా, సొసైటీ పేట, గాంధీ బొమ్మ సెంటర్,గౌడ్ పేట, గవర్నమెంట్ హాస్ప టల్ ఏరియా, వీనస్ బజార్, శాంతి థియేటర్ ఏరియా, పాత టిడిపి ఆఫీస్ ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయ బడును కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు అందరూ సహకరించగలరని కోరారు.

'ఈడే' కూచిపూడి కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-కూచిపూడి:మొవ్వ మండ లంలోనికూచిపూడి గ్రామపంచాయతీ కార్యదర్శి (పూర్తి అదనపు బాధ్యతలు)గా మంత్రిపాలెం పంచాయతీ కార్యదర్శిగా కొనసాగుతున్న ఈడే వీరహనుమాన్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. ఈయనకు ఈ పంచాయతీ కార్యదర్శి (పూర్తి అదనపు బాధ్యతలు)గా కొనసాగిన మొవ్వ పంచాయతీ కార్యదర్శి కళ్ళేపల్లివెంకట సోమేశ్వరరావు చార్జ్ అప్పగిం చారు. శనివారం అత్యవసర సమావేశాన్ని నిర్వహించటం తోసర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి, హాజరైన పాలకమండలి సభ్యులు అభినందించారు.

ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే

- శాప్ ఛైర్మన్ రవినాయుడు
- క్రీడాకారులకు రూ.16కోట్ల బకాయిలను విడుదల
- అమరావతి ఛాంపియన్‌షిప్ విజేతలకు రూ.33లక్షల నగదు ప్రోత్సహకాలు
- క్రీడాసంఘాల సమస్యలను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-విజయవాడస్పోర్ట్స్ : శాప్ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో ఈ ఏడాది నేషనల్ స్పోర్ట్స్ డేను విశాఖలో ఘనంగా నిర్వహించినట్లు శాప్ ఛైర్మన్ రవినాయుడు తెలిపారు. శాప్ కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వచ్చే ఏడాది నేషనల్ స్పోర్ట్స్ డేలో 3 లక్షల మంది క్రీడాకారులను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. గతంలో క్రీడాకారులకు రూ.16 కోట్ల బకాయిలను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. అమరావతి ఛాంపి యన్షిప్ విజేతలకు రూ.33 లక్షల నగదు ప్రోత్సాహకాలను అందజేసినట్లు వెల్లడించారు. మెగా డీఎస్సీలో క్రీడాకారుల కోసం 421 పోస్టులను కేటా యించినప్పటికీ, 870కి పైగా ఫేక్ సర్టిఫికెట్లు గుర్తించినట్లు, వాటిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఫేక్ సర్టిఫికెట్లు సమర్పించినా, జారీ చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నిజమైన క్రీడా కారులకు అన్యాయం జరగనివ్వమని, శాప్ గుర్తింపు లేని సంఘాల తరపున ఆడిన క్రీడాకారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రవినాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడా సంఘాలు క్రీడాకారులను ఇబ్బంది పెట్టొద్దని, ప్రతి 6 నెలలకు సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఒక క్రీడకు ఒకే సంఘం ఉండాలని, లేనిపక్షంలో శాప్ జోక్యం చేసుకుంటు౦దని హెచ్చరించారు. క్రీడా సంఘాలు క్రీడలను ధనార్జన మార్గంగా భావిస్తే సహించబోమన్నారు. విజిలెన్స్ నివేదిక ప్రభుత్వానికి చేరినట్లు, వచ్చే నెల 5లోగా చర్యలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

వినాయకునికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ గ్రామ తూర్పు భాగంలో బ్లాస్ట్ బాయ్స్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా గణపతి విగ్రహానికి టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, పిఎసి ఎస్ సొసైటీ అధ్యక్షుడు కూచిపూడి సుబ్బయ్య, నాయకులు చలసాని చక్ర పాణి, గొరిపర్తి రవికుమార్, జాజుల ప్రసాదులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు శనివారం స్వీకరించారు. కార్యక్రమంలో పొను గోటి సత్యనారాయణ, కూచిపూడి బంగా రయ్య, బళ్లా వెంకట సుబ్రహ్మణ్యం, వినాయకుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లక్ష్మీపురం పీఏసీఎస్ నూతన కార్యాలయ భవనం ప్రారంభం

విశాలాంధ్ర-తిరువూరు: లక్ష్మీపురం గ్రామంలో 23 లక్షల నిధులతో నిర్మించిన పీఏసీఎస్ నూతన కార్యాలయ భవనాన్ని శనివారం ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు, ఛైర్పర్సన్, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాంతో కలసి పీఏసీఎస్ నూతన పవనాన్ని ప్రారంభించారు. అనంతరం లక్ష్మీపురం పీఏసీఎస్ కమిటీ చైర్ పర్సన్ నెక్కడపు ప్రమీల, కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన నెట్టెం రఘురాం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, అనంతరం సభా ప్రాంగణం చేరు కొని ఎమ్మెల్యే శ్రీనివాసరావు అధ్యక్షతన సభ వేదిక లో ముఖ్యఅతిథి నెట్టం రఘురాం, చెరుకూరు రాజేశ్వరరావు, సుంకర కృష్ణమోహన్, నెక్కడుపు శ్రీనివాసరావు, బొల్లినేని నాగేంద్ర (నాగు), మిద్దె నరసింహ, కోట పుల్లారావు, మాజీ జెడ్పిటిసి దిరి శాల కృష్ణారావు, వాసం మునియ్య, పి ఎస్ సి ఎస్ చైర్మన్ మల్లారెడ్డి, గద్దె అనీల్, బొల్లినేని ఉషారాణి, బొల్లినేని రఘురాం, లక్ష్మీపురం గ్రామ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు వేదికని అలంకరిం చారు. అనంతరం శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ లక్ష్మీపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 80 ఏళ్ల నాటి చరిత్ర కలిగిన సంఘం కావడం సంతోషం వ్యక్తం చేసారు. లక్ష్మీపురం సహకార సంఘం లో 1033 మంది సభ్యులు ఉన్న సొసైటీ లో రాబోయే సంవత్సరానికి 80 ఏళ్ళు పూర్తి చేసుకొని సంబరాలకు సంసిద్ధం ఉందని అన్నారు. ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథి కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టం రఘురామ్ మాట్లాడుతూ లక్ష్మీపురం సహకార సంఘం నూతన పాలకవర్గ సభ్యులను అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో సహకార సంఘాలు అన్ని హంగులతో రూపాంతరం చెంది డిజిటల్ సహకారంతో సంఘాలు బలోపేతం అవుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో వున్నాయి అన్నారు.రైతులకు సకాలంలో అన్ని రకాల రుణ సదుపాయాలు కల్పిస్తూ సంఘాలు బలోపేతం అవుతున్నాయి అన్నారు.రాష్ట్రంలో ఎరువులు కొరత ఉన్న మాట యదార్థమని కేంద్ర ప్రభుత్వ సహకారంతో రానున్న వారం పది రోజుల్లో ఓడరేవుల ద్వారా తెప్పించి రైతులకు త్వరతగతిన అందచేస్తామన్నారు. టిడిపి అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సిల్క్ ఎక్స్‌పో ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ: ఎంతో మంది కళాకారులు తమ కళా నైపుణ్యంతో రూపొందించిన పట్టు వస్త్రాలకు ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో వేదికైందని, నేతన్నలే నేరుగా అమ్మకాలు నిర్వహించడం ద్వారా తక్కువ ధరకు వినియోగదారులకు అందుబాటులోకి వస్తున్నాయని కేశినేని జానకీ లక్ష్మి అన్నారు. కేంద్ర చేనేత, జౌళి శాఖ సహకారంతో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో ఆధ్వర్యంలో స్థానిక ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన సిల్క్ ఎక్స్‌పోను శనివారం పార్ల మెంటు సభ్యులు కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకీ లక్ష్మి ప్రారంభించి పట్టు వస్త్రాల స్టాళ్లను తిలకించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వస్త్రాభిమానులను అలరించేలా ఏర్పాటుచేసిన ఎక్స్‌పోలో బెనారసి, పశ్చిమబెంగాల్ బొటిక్ ఐటెమ్స్, టస్సార్ కాంత, చందేరి, కోటా, రాజ్‌కోట్ పటోలా, గద్వాల్, కలంకారి, కాంచీపురం, వెంకటగిరి, ఉప్పాడ జాంధానీ. ఇలా వివిధ కళాత్మక వస్త్రాలను ఒకే వేదికపై వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో నిర్వాహకులు వై.శ్రీనివాసరావు,ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో బ్రాండ్ అంబాసిడర్ పి.దీపిక, మహిళా పారిశ్రామికవేత్త సజ్జా మంజుల పాల్గొన్నారు.

యూనివర్శిటీ విద్య సమాజానికి ఉపయోగపడాలి

విశాలాంధ్రబ్యూరో-మచిలీపట్నం : కృష్ణావిశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించి నవారు సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపే వారిలా తయారు కావాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి కె. రాంజీ పిలుపు నిచ్చారు. శనివారం కెయూ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఇండక్షన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ఇంజనీరింగ్ ను మంచి మార్కులతో పూర్తి చేయ డమే కాకుండా మంచి నడవడికతో పూర్తి చేయడం ముఖ్యమన్నారు. ఇంజనీ రింగ్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు నెలకు నలభై వేల నుండి నాలుగైదు లక్షల వరకు ఉంటుందని, నైపుణ్యాన్ని బట్టి ఆధారపడి ఉంటుందన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయంలో చదువుతున్న వారికి రెండువందల శాతం ఉద్యోగ అవకాశాలు ఉంటాయ న్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. విజయకుమారి అధ్యక్షతన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష, ఇంజనీరింగ్ డీన్ ఆచార్య వైకె. సుందర కృష్ణ, శ్రీ సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర ఇన్చార్జ్ కె. సాయి అరుణ, జిల్లా అధ్యక్షులు కె. చంద్రశేఖర్, శ్రీకాకుళం జిల్లా సమన్వయకర్త ఎం. జనార్ధనరావు పలువురు సహాయ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

COURT NOTICE

మహారాజశ్రీ అనకాపల్లి 10 వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A.159/2021 IN O.S.11/2018

Between:
Adari Prasad & another ... Petitioners/Plaintiffs
And:
Adari Kasirao & others ... Respondents/Defendants
To
7th Respondent:
Smt. Kandregula Vidhya, W/o Mohan, Hindu, aged 41 years, private employee, residing at Gowri Nagar (Mankollu) Village, Chatrai mandal, Krishna District, Pin code No.521214.

I.A. NOTICE

పై నెంబరు పిటీషన్ ను 4 వ ప్రతివాది అయిన **బుద్ధ పశుపతి రావు** గారి తాలూకా వారసులును పై నెంబరు దావాలో చేర్చుమని దాఖలు చేసియుంటిరి. కాగా పై నెంబరు పిటీషన్ లో 7 వ రెస్పాండెంటు అయిన మీకు నోటీసు నిమిత్తం తే **15-09-2025** దీ కి వాయిదా అయివున్నది. కావున మీరు సదరు తేదిన మీరు గాని మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో ఉదయం గం **10-30** నిలకు హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచుకోవలెను లేనిచో మీ పరోక్షమందు తీర్మానించడం మగునని ఇందు మూలంగ తెలియపరచడమైనది.

లంక జగన్నాధం, లంక పార్వతీశ్వర్
అడ్వకేట్లు
అనకాపల్లి
అనకాపల్లి
తే 30-08-2025 దీ

COURT NOTICE

మహారాజశ్రీ అనకాపల్లి 10 వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A.158/2021 IN O.S.11/2018

Between:
Adari Prasad & another ... Petitioners/Plaintiffs
And:
Adari Kasirao & others ... Respondents/Defendants
To
7th Respondent:
Smt. Kandregula Vidhya, W/o Mohan, Hindu, aged 41 years, private employee, residing at Gowri Nagar (Mankollu) Village, Chatrai mandal, Krishna District, Pin code No.521214.

I.A. NOTICE

పై నెంబరు పిటీషన్ ను 4 వ ప్రతివాది అయిన **బుద్ధ పశుపతి రావు** గారి తాలూకా వారసులును చేర్చుటలో 4 వ ప్రతివాది పై abatement ఆర్డర్ ను రద్దు పరచమని దాఖలు చేసియుంటిరి. కాగా పై నెంబరు పిటీషన్ లో 7 వ రెస్పాండెంటు అయిన మీకు నోటీసు నిమిత్తం తే 15-09-2025 దీ కి వాయిదా అయివున్నది. కావున మీరు సదరు తేదిన మీరు గాని మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో ఉదయం గం 10-30 ని లకు హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచుకోవలెను లేనిచో మీ పరోక్షమందు తీర్మానించడం మగునని ఇందు మూలంగ తెలియపరచడమైనది.

లంక జగన్నాధం, లంక పార్వతీశ్వర్
అడ్వకేట్లు
అనకాపల్లి
అనకాపల్లి
తే 30-08-2025 దీ

COURT NOTICE

మహారాజశ్రీ అనకాపల్లి 10 వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A.157/2021 IN O.S.11/2018

Between:
Adari Prasad & another ... Petitioners/Plaintiffs
And:
Adari Kasirao & others ... Respondents/Defendants
To
7th Respondent:
Smt. Kandregula Vidhya, W/o Mohan, Hindu, aged 41 years, private employee, residing at Gowri Nagar (Mankollu) Village, Chatrai mandal, Krishna District, Pin code No.521214.

I.A. NOTICE

పై నెంబరు పిటీషన్ ను 4 వ ప్రతివాది అయిన **బుద్ధ పశుపతి రావు** గారి తాలూకా వారసులును చేర్చుటలో జరిగిన 235 రోజుల ఆలస్యం ను condone చేయించమని దాఖలు చేసి యుంటిరి. కాగా పై నెంబరు పిటీషన్ లో 7 వ రెస్పాండెంటు అయిన మీకు నోటీసు నిమిత్తం తే **15-09-2025** దీ కి వాయిదా అయివున్నది. కావున మీరు సదరు తేదిన మీరు గాని మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో ఉదయం గం **10-30** ని లకు హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచుకోవలెను లేనిచో మీ పరోక్షమందు తీర్మానించడం మగునని ఇందు మూలంగ తెలియపరచడమైనది.

లంక జగన్నాధం, లంక పార్వతీశ్వర్
అడ్వకేట్లు
అనకాపల్లి
తే 30-08-2025 దీ
అనకాపల్లి

దసరా ఉత్సవ ఏర్పాట్లు సీపీ పరిశీలన

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): దసరా ఉత్సవ ఏర్పాట్లను విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు శనివారం పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో భక్తులు అమ్మవారిని దర్శించుకు నేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భద్రత ఏర్పాట్లలో భాగంగా కెనాల్‌రోడ్డులోని వినాయకగుడి వద్ద నుండి ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లలో నడుచుకుంటూ ఆయన పరిశీలించారు. అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. దర్శనం అనంతరం భక్తులు వెళ్లే మార్గాలను పరిశీలించి, ఇబ్బందుల లేకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏడీసీపీ గుణ్ణం రామకృష్ణ, ఏసీపీ దుర్గారావు, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ దుర్గారావు, ఆలయ అధికారులు ఉన్నారు.

నూతన బార్ పాలసీ విధానానికి తగ్గిన స్పందన

విశాలాంధ్ర -బ్యూరో మచిలీపట్నం : నూతన బార్ పాలసీ విధానం 2025-28 మూడు సంవత్స రాలకు కృష్ణాజిల్లా నూతన ఎక్సైజ్ పాలసీ ద్వారా బార్‌ల లైసెన్సులు ఎంపిక ప్రక్రియ మచిలీ పట్నం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. కృష్ణాజిల్లా వ్యాప్తంగా 43 బార్లకు జనరల్ కేటగిరి, 26 గీత కార్మి కుల కేటగిరి, 4 డ్రా ద్వారా ఎంపిక చేయడమైంది. ఇంకా 13 షాపులకు పెద్దగా స్పందన లేకపోవడంతో మరోమారు వీటికోసం నోటిఫికేషన్ జారీ చేస్తామని ఎక్సైజ్ అధికారులు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్త పాలసీ విధానం వలన తీవ్ర నష్టాన్ని చూడవలసి వస్తుందని వ్యాపారులు వాపోతున్నారు. ముఖ్యంగా బార్‌కి 4 దరఖాస్తులు నిబంధనలు, బార్లకు వచ్చే మద్యంపై అదనపు పన్ను వంటి నిబంధనలే కారణమని వ్యాపారులు చెబుతున్నారు.

పోలీసులకు ఆత్మీయ వీడ్కోలు

- బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి విరమణ పొందడం అభినందనీయం
- ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారు.
- సీపీ రాజశేఖర్ బాబు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): సుదీర్ఘ కాలం, క్రమశిక్షణ, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందడం అభిందనీయమని విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖర్‌బాబు అన్నారు. శనివారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పదవీ విరణ పొందిన అధికారులు, సిబ్బందికి ఆయన ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌శాఖలో చేరి సుదీర్ఘ కాలం సమాజానికి సేవ చేయడం గొప్ప విషయమన్నారు. కుటుంబ సభ్యులను వదిలి క్రమశిక్షణ, అంకిత భావంతో ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించారని తెలిపారు. ఇప్పటి వరకు 24 గంటలు ఉద్యోగంలో బీజీగా గడిపారని, ఇప్పటి నుంచి ఒక్కసారిగా ఖాళీ అయితే చాలా ఇబ్బంది ఉంటుందన్నారు. పదవీ విరమణ పొందిన వారు ఆధ్యాత్మిక పరంగా కానీ, ఒక వ్యాపకం చూసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలని కోరారు. పదవీ విరమణ పొందిన 6 మంది పోలీస్ అదికారులను అభినందించి, శాలువాతో సత్కరించి ఆత్మీయ విడ్కోలు పలికారు. కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ కేజీవీ.సరిత, క్రైం డీసీపీ తిరుమలేశ్వరరెడ్డి, ఏడీసీపీ రాజారావు, ఏవో సునీత, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సోమయ్య, అసోసియేషన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

పదవీవిరమణ పొందిన వారి వివరాలు :
1) ఏవీఎల్ ప్రసన్న కుమార్ అడిషనల్ డిప్యూటీ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్‌వింగ్), 2) బి.కృష్ణమోహన్ సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (టాస్క్‌ఫోర్స్), 3) డి.నయోమి అసి స్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (3వ ట్రాఫిక్ వింగ్), 4) కే.కోటేశ్వ రరావు అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ (సీఏఆర్), 5) ఆర్.శివ కృష్ణ హెడ్ కానిస్టేబుల్ (సీసీఆర్‌బీ), 6) వై.డేవిడ్ రాజు అసిస్టెంట్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ (సీఏఆర్)

సీపీని కలిసిన నూతన సూపరిండెంట్లు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఏలూరు రేంజ్ పరిధిలోని పోలీస్ పరిపాలనా విభాగంలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వారికి సీనియారిటీ అర్హతను బట్టి సూపరిండెట్లుగా పదొన్నతి కల్పించి బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో పోలీస్ కమిషనరేట్ పరిపాలనా విభాగంలో సీనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తూ సూపరిండెంట్లుగా పదోన్నతి పొందిన అధికారులు శనివారం విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖరబాబును మర్యాద పూర్వకంగా కలిశారు.

పదోన్నతులు పొందిన వారి వివరాలు: జే.పద్మ, ఎం.వాణి, ఏ.విజయలక్ష్మీ, పి.నాగేశ్వరరావులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిణ్ డీసీపీ కేజీవి సరిత, అధికారులు పాల్గొన్నారు.

పీఆర్‌సీ కమిషనర్ వెంటనే నియమించాలి

- ఏపీ ఎన్జీజీఓస్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు డి.ఎస్.ఎన్. రెడ్డి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల లాగే ప్రభుత్వ ఉద్యోగులు సైతం కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించుకున్నామని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఏ.పీ.ఎన్.జీ.జీ.ఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణ రెడ్డి డిమాండ్ చేసారు. శనివారం గాంధీనగర్‌లో ఏపీ ఎన్జీజీవో హోంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు డి. ఎస్.ఎన్. రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తి కావస్తున్న తరుణంలో ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగులు తమకు రావలసిన బకాయిలను, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేయలేదని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక అవకతవకల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సమయమనం పాటించారన్నారు. కానీ ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో స్పందిస్తున్న తీరు నిరాశాజనకంగా ఉందన్నారు. ప్రధానంగా పీఆర్‌సీ కమిషన్ నియామకంలో ప్రభుత్వం దోబూచులాట మానేసి పీఆర్‌సీ కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. పీఆర్‌సీ కమిషనర్ నియామకం గురించి గత ప్రభుత్వ కాలంలో డా. మన్మోహన్ సింగ్, ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్)ను 12వ వేతన సవరణ సంఘం కమిషనర్‌గా నియమించడం జరిగిందని కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆయన పదవికి రాజీనామా చేశారని జూలై 23 నుండి వేతన సవరణలు అమలు కావలసి ఉన్నప్పటికీ దాదాపు రెండు సంవత్సరాలు గడిచిందని ఉద్యోగులు పెన్షనర్లకు న్యాయం జరిగేలా తక్షణమే కొత్త కమిషనర్ నియామకం చేపట్టాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు గ్రాట్యుటీ, కమ్యూటేషన్ మొత్తాలు మొదలైనవి తక్షణమే విడుదల చేసి, వారికీ రిటైర్మెంట్ అనంతరం అవసరాలు తీర్చుకు నేలా ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా కోరారు. ఈ సమావేశంలోజిల్లా కార్యదర్శి పి. రమేష్,జిల్లా సహాధ్యక్షులు వి.వి. ప్రసాద్, కోశాధికారి బి.సతీష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.వి.రమణ, ఉపాధ్యక్షులు ఎం.రాజుబాబు, మహిళాకార్యదర్శి కె.శివ లీల జిల్లాలోని తాలూకా, యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

తెలుగు, క్రీడా దినోత్సవ వైభవోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : తెలుగు వారంతా తెలుగులోనే తమ దైనందిన వ్యవహారాలు నడుపుకొని తెలుగు వారిగా జీవించినప్పుడే గిడుగు రామమూర్తి పంతులు ఆత్మకు శాంతి లభిస్తుందని తెలుగు రిసోర్స్ పర్సన్ జూపూడి రామకృష్ణ అన్నారు. పాతబస్తీలోని ఎస్ కే పి వి హిందూ హైస్కూల్ లో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జూపూడి రామకృష్ణ మాట్లాడుతూ ప్రజల మాట్లాడుకునే భాషలోనే పాఠ్యపుస్తకాలతో సహా భాషకు సంబంధించిన అన్ని వ్యవహారాలు సాగాలని తన జీవితపు చివరి శ్వాస వరకు గిడుగు వెంకట రామమూర్తి కృషి చేశారని తెలిపారు. పాఠశాల కార్యదర్శి కే ఎల్ వి మోహనరావు మాట్లాడుతూ ప్రజల భాష కోసం పరితపించిన పుణ్యజీవిగా గిడుగును అభివర్ణించారు. క్రీడల్లో తమ పాఠశాలకు నేషనల్ స్థాయిలో గుర్తింపు ఉందన్నారు. క్రీడా ప్రతిభ అవార్డుల్లో జిల్లా స్థాయిలో తమ పాఠశాల ఐదవ స్థానం సాదించిందన్నారు. తొలుత గిడుగు రామ్మూర్తి, ధ్యానం చేద్దాంధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. క్రీడల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులను, పిఈటి ప్రసాద్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు, ఉపాధ్యాయుల ప్రతినిధి బ్రహ్మేశ్వర రావు, తెలుగు ఉపాధ్యాయులు కొంచెం శ్రీనివాస్, డాక్టర్ ఎస్. వెంకటేశ్వరరావు, డాక్టర్ కొమాండూరి కృష్ణ, వ్యాయామాధిపతి ఎం.వి సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచి పుస్తకపఠనం పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం బాలికల ఉన్నత పాఠశాల లో 50 మంది విద్యార్థులకు గ్రంథాల యంలో శాశ్వత సభ్యత్వం శనివారం చేర్పించడమైనది. ఈ సొమ్మును రొటీరియల్ జాస్తి వెంకట కృష్ణ రావు స్పాన్సర్ చేశారు రోటరీ క్లబ్ అధ్యక్షులు జి వి రవిబాబు సెక్రెటరీ కె నాగరాజు సీనియర్ రోటేరియన్లు నర్రా సీతారామారావు ,గన్నే వెంకట్రావు, సురేష్ బాబు మరియు హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థి దశ నుండే గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలు చదివే అలవాటుని పెంపొందించుకోవాలని తద్వారా జ్ఞాపకశక్తి పెరిగి వ్యక్తిత్వ వికాసం పెంపొందించబడి మంచి పౌరులుగా ఎదుగుతారని అందుకు మీరందరూ కష్టపడి చదువుకోవాలని వక్తలు సూచించారు గ్రంథాలయ అధికారి కే నాగరాజు గ్రంథాలయం ఉన్న పుస్తకాల గురించి మరియు గ్రంథాలయ పని వేళలు అందించే సేవలు వివరించారు. గ్రంథాలయంలో ఎక్కువ పుస్తకాలు చదివిన విద్యార్థులకు వారోత్సవాల సందర్భంగా మంచి బహుమతులు అందజేస్తామని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నర్రా సీతారామారావు తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఏసీలు నిద్రపోతున్నాయి

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏసీలు రిపేరుకు నోచుకోక రెస్ట్ మోడ్‌లోకి వెళ్లి పోయాయి. ఆసుపత్రిలోని ఐసీయూ, ఎల్లో జోన్‌లలో కొత్తగా ఏర్పాటు చేసిన ఏసీలు దాదాపు పదిరోజులుగా పనిచేయడం లేదు. కొన్నిరోజులుగా వర్షాలుపడటం, వాతావరణం చల్లగా ఉండటంతో రోగులు పెద్దగా ఇబ్బ ంది పడలేదు. శనివారం ఎండతాకిడి ఎక్కువగా ఉండటం చేత ఉక్కపోతతో రోగులు అల్లాడిపోతున్నారు. ఈ విష యమై సంబందిత డిపార్ట్‌మెంట్ వారిని వివరణ కోరగా ఏంచేస్తాం సార్ ఏసీల కాంట్రాక్ట్ అధికార పార్టీ వారు తీసుకోవడం వలన ఎక్కువ ఒత్తిడి చేయలేకపో తున్నాం అని సమాధానం ఇవ్వడం విడ్డూరం. ఒప్పుకున్న పనిచేసి రోగులకు ఇబ్బంది లేకుండా చేయాలి కానీ అన్నింటికి పార్టీని అడ్డుపెట్టుకోవడం సరికాదని రోగులు అభిప్రాయపడుతున్నారు.

ఎరువుల కుంభకోణంపై విచారణ

- 50టన్నుల దారిమళ్లినట్లు అనుమానం వ్యక్తంచేసిన అధికారులు

విశాలాంధ్ర-ఏ కొండూరు: మండలంలోని చీమలపాడు గ్రామంలో యూరియ కుంభకోణంపై పెద్దఎత్తున సాగిన ప్రచారంతో అధికార యంత్రాంగం స్పందించి విచారణ చేపట్టారు. ప్రైవేట్ ఎరువుల దుకాణాలకు దొడ్డి దారిన తరలించినట్లు వచ్చిన ఆరోపణలపై జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆదేశాలతో జిల్లా మార్క్ ఫెడ్ మేనేజర్ సాయి మల్లికా, ఎ.కొండూరు తహసీల్దార్ కె.లక్ష్మీ చీమలపాడు కో-ఆపరేటివ్ సొసైటీలో రైతుల సమక్షంలో మండల వ్యవసాయాధికారిని బహిరంగా విచారించారు. మార్క్‌ఫెడ్ నుండి ఎ. కొండూరు మండలానికి 50 టన్నుల యూరియా, డిఎపి సరఫరా చేసినట్లు మేనేజర్ రైతులకు చెప్పారు. దీంతో రైతులు ఏవో తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, రైతులకు ఒక్క ఎరువుల కట్ట కూడా ఇవ్వలేదని, వచ్చిన 50 టన్నుల ఎరువులను ఆయా గ్రామాల్లోని ప్రైవేట్ ఎరువుల దుకాణాలకు తరలించి, ఎరువుల దుకాణా దారుల యజమానుల ద్వారా బ్లాక్ లో అమ్మకాలు జరిపినట్లు రైతులు తెలిపారు. దీంతో రైతు సేవా కేంద్రం ఇన్చార్జ్ ని రైతుల సమక్షంలోనే పిలిపించి, ఎరువులను ప్రైవేటు దుకాణాలకు ఎందుకు తరలించారని విచారించగా, ఏవో తనను నీకు సంబంధం లేదు, అన్ని విషయాలను నేనే చూసుకుంటానని అన్నట్లు విచారణ అధికారులకు తెలియజేయడంతో అధికారులు ఏవో నుండి రాతపూర్వకంగాను, వాంగ్మూళనం తీసుకున్నారు. అనంతరం కో-ఆపరేటివ్ బ్యాంకులో ఎరువులు నిల్వ ఉంచే గోడౌను ను పరిశీలించారు. అనంతరం చీమలపాడు లోనే రైతు సేవా కేంద్రానికి వెళ్లి అక్కడ కూడా పరిశీలించి, జిల్లా అధికారి ఏవో ను ఎరువుల కట్టలు దిగుమతి చేయడానికి గోడౌన్లు బాగానే ఉన్నాయి కదా, మీరు ప్రైవేటు వ్యక్తులకు ఎందుకు తరలించారని రైతుల సమక్షంలోనే ప్రశ్నించారు. దీంతో పొంతన లేని సమాధానం చెప్పడంతో ఏవోను మందలించారు. అనంతరం రామచంద్రాపురంలోని రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించి, ఎరువుల దుకాణాలకు తరలించినట్లు తెలుసుకున్నారు. అనంతరం ఎ. కొండూరులోని ఏవో కార్యాలయానికి వెళ్లి విచారణ జరిపి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు భరోతు పీక్లా నాయక్, జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బి.భీమా నాయక్, సహకార సంఘం అధ్యక్షుడు బెజవాడ శంకర్, గ్రామ టిడిపి అధ్యక్షుడు కొండెపాటి సుబ్బారావు, ఎన్టీఆర్ జిల్లా కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్ ఉన్నారు.

లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో శనివారం జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో టెన్త్ ఎడిజే బి. బాబు నాయక్, కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు, ఎన్జీఓ కరెడ్ల సుశీల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. శర్మిష్ట, డా. శ్రీనిధి పాల్గొన్నారు. ఈ సమావేశంలో పిసిపిఎన్‌డిటి అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లకు అనుమతులిస్తున్నట్లు తెలిపారు. ఐదు కొత్త రిజిస్ట్రేషన్లు, రెండు రెన్యువల్, ఐదు మోడిఫికేషన్ కొరకు దరఖాస్తులు చేయగా వాటికి అనుమతి ఇవ్వడం జరిగిందని తెలిపారు. లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరమని అట్టి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లాలో 94 స్కానింగ్ సెంటర్లు రిజిస్టర్ కాగా వాటిలో 19 చోట్ల డెకాయ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని, 42 స్కాన్ సెంటర్లు తనిఖీలు చేయడం జరిగిందని డి ఎం హెచ్ఓ డా. శర్మిష్ట జిల్లా కలెక్టర్‌కి వివరించారు.

డ్రెయిన్లలో డీసిల్టింగ్ పూర్తి చేయండి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలోని మేజర్ ఔట్ ఫాల్ డ్రెయిన్లలో డీసిల్టింగ్ పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగర పర్యా టనలో భాగంగా కమిషనర్ శనివారం వన్‌టౌన్, నైజాం గేట్, కృష్ణవేణి క్లాత్ మార్కెట్, కబేళ, హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రాంతాల్లో పర్యటించి మేజర్ ఔట్ ఫాల్ డ్రెయిన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ ఔట్ ఫాల్ డ్రెయిన్లలో ఎలాంటి వ్యర్థాలున్నా వెంటనే తీసివేయాలని, కృష్ణవేణి మార్కెట్ వద్ద ఉన్న ఔట్ ఫాల్ డ్రెయిన్లలో వెంటనే ఎస్కలేటర్‌ను అమర్చి అక్కడున్న వ్యర్థాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. ప్రతి ఔట్ ఫాల్ డ్రెయిన్ల వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేసి దానికి ఒక గేటును ఏర్పాటు చేసి నాలా మాన్‌తో ఎప్పటికప్పుడు పూడికలు తీసేటప్పుడు గేట్‌ను ఓపెన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కబేలలో జంతు వ్యర్థాలను సక్రమంగా నిర్వా హణ చేయాలని, జంతు వ్యర్థాలతో సంపద సృష్టించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీ అన్న క్యాంటీన్‌కు వచ్చే ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని వారికి అనుగుణంగా అన్న క్యాంటీన్‌లో మెరుగైన వసతులను కల్పించేం దుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటి కప్పుడు క్యాంటీన్‌కు వచ్చేవారి అభిప్రాయాన్ని తెలుసుకుంటూ వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ మహిళలకు డ్రైవింగ్ శిక్షణ

విశాలాంధ్ర-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకి చెందిన హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ పాఠశాలలో హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు ఎన్టీఆర్ జిల్లాలోని షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు షేక్ షాహిద్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి చేసిన ధరఖాస్తుకు లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్, హెవీ డ్రైవింగ్ లెర్నర్స్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ పత్రాలను జత చేసి కృష్ణా జిల్లా కలెక్టరేట్‌లోని యస్.సి కార్పొరేషన్ కార్యాలయములో సెప్టెంబర్ 7వ తేదీలోపు అందజేయాలని తెలిపారు. ఇతర వివరాలకు 96520 57244 నెంబర్‌ను సంప్రదించగలరని తెలిపారు.

సేవలపై యూజర్లకు అవగాహన పెంపొందించుకోవాలి

- ఈజ్ ఆఫ్ డూయింగ్, స్పీడ్ డూయింగ్‌లో జిల్లాను అగ్రగామిగా నిలపాలి
- కలెక్టర్ జి. లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: పారిశ్రామిక రంగానికి సంబంధించి సమన్వయ శాఖలు అందించే అన్ని సేవలపైనా యూజర్లకు పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించాలని ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లోనూ జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జరిగింది. తొలుత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో వ్యాపార అనుకూల వాతావరణాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డీపీఐఐటీ) నిర్వహించే బీఆర్ఏపీ-2024 సర్వేపై పారిశ్రామిక వర్గాలకు అవగాహన కల్పించారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ర్యాంకింగ్స్ ఇచ్చే విధానాన్ని, పరిమితులను క్షుణ్నంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ర్యాంకింగ్‌ను మెరుగుపరిచేందుకు వీలుగా ప్రతి శాఖ ద్వారా సేవలు పొందిన వారికి సింగిల్ విండో వ్యవస్థతో పాటు వివిధ ఆన్‌లైన్ సేవలు వంటివాటిపై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించాలన్నారు. ముఖ్యంగా వాణిజ్యం, లేబర్ డిపార్ట్‌మెంట్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, పరిశ్రమలు తదితర శాఖలు దీనిపై దృష్టిపెట్టాలన్నారు. వివిధ అనుమతులకు సంబంధించి ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 29 వరకు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా 2,958 దరఖాస్తులు రాగా 2,921 దరఖాస్తులు పరిష్కారమయ్యాయని, మిగిలిన వాటిని నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా వివిధ పారిశ్రామిక అభివృద్ధి విధానాల కింద పది క్లెయిమ్‌లకు రూ. 1.52 కోట్ల మేర పారిశ్రామిక ప్రోత్సాహకాలకు కమిటీ ఆమోదం తెలిపింది. పరిశ్రమల ఏర్పాటుకు అత్యుత్తమ వాతావరణం రాష్ట్రంలో ఉందని.. ఔత్సాహికులు పెద్దఎత్తున పెట్టుబడులతో ముందుకు రావాలన్నారు. 2025-26కు సంబంధించి పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ పథకాల అమల్లో పురోగతిని కమిటీలో చర్చించి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు, యూనిట్ల ప్రారంభానికి కలెక్టర్ లక్ష్మీశ దిశానిర్దేశం చేశారు. రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ (ర్యాంప్)కు సంబంధించి మండల ప్రధాన కేంద్రాల్లో షెడ్యూల్ ప్రకారం ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వర్క్‌షాప్‌లను నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఆర్.వెంకటరావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కె.బాబ్జి, ఎల్‌డీఎం కె.ప్రియాంక, పీసీబీ ఈఈ పి.శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, పారిశ్రామిక అసోసియేషన్ల ప్రతినిధులు, సర్వీస్ యూజర్లు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : తిరుమల తిరుపతి దేవస్థానం లోని లడ్డు, ప్రసాదాల తయారీ విభాగం లో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న బ్రాహ్మణుల సమస్యలను పరిశీలించి, దశాబ్దాలుగా తాత్కాలిక ఉద్యోగులుగా ఉన్న వారిని వెంటనే పర్మెంట్ చేయడమే కాకుండా వారికి అవసరమైన ఆరోగ్య బీమాను తక్షణమే కలిపించాలని డిమాండ్ చేస్తూ ధార్మిక పరివార్ అండ్ బ్రాహ్మణ సంక్షేమ వేదిక ల ఆధ్వర్యం లో ప్రత్యేక ఆందోళనలకు సిద్దమవుతున్నారు. శనివారం విజయవాడలోని హోటల్ స్వర్ణ పాలెస్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ధార్మిక పరివార్ జాతీయ అధ్యక్షులు వివి రామారావు మాట్లాడుతూ గత 25 సం.లుగా దేవుని కైంకర్యాలలో భాగమై ఎంతో కీలకమైన ప్రసాదాల తయారీలో భక్తి శ్రద్ధలతో నిమగ్నమైన పోటు లోని లడ్డూ మరియు ఇతరత్రా ప్రసాదాల తయారీ కార్మికులను దుర్భర జీవితాలను గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 25 సం.లకు పైగా పని చేసిన వారెందరో ఉన్నా ఇంత వరకూ వీరిని రెగ్యులరైజ్ చేయకపోవడం వలన వారికి ఉద్యోగులకు సమానంగా అందాల్సిన ఇతర ప్రయోజనాలు అందడం లేదన్నారు. దారుణ స్థితిలో కార్మికులు ఉన్నారని పేర్కొన్నారు. అదే సందర్భంలో టిటిడి లోని పలు ఇతర కార్మికులను దేవస్థాన యాజమాన్యం పలు సందర్భాలలో రెగ్యులరైజ్ చేసిందని పేద బ్రాహ్మణుల విషయంలో మాత్రం చొరవ చూపకుండా చిన్న చూపు చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమలలో శ్రీవారి సన్నిధి లో ముఖ్యంగా అందరూ ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ తయారీ పని లో నిమగ్నమైన పేద బ్రాహ్మణ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చెయ్యాలని అలానే వారికి కూడా ఇతర %టిణ% ఉద్యోగస్థుల వలే ఆరోగ్య భీమా సదుపాయాన్ని వెంటనే కలిపించాలని డిమాండ్ చేశారు. దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్న ఈ కార్మికుల తరపున పోరాడాలని ధార్మిక పరివార్, బ్రాహ్మణ సంక్షేమ వేదిక ల తరపున నిర్ణయించామని ఇందులో భాగంగా భాగంగా టిటిడి పేద బ్రాహ్మణుల సమస్యలపై దృష్టి సారించాలని కోరుతూ అమెరికా, కెనడా, యుకే, ఆస్ట్రేలియా, సింగపూర్ దేశాల్లోని మా ధార్మిక పరివార్, బ్రాహ్మణ సంక్షేమ వేదిక అధ్వర్యం లో 146 నదీ జలాల మహ రుద్రాభిషేకాన్ని ఆయా దేశాలలో సెప్టెంబర్ 6న విజయవాడలోని సత్యనారా యణ పురం సెప్టెంబర్ 14న నిర్వహించబోతున్నామని వెల్లడించారు. రుద్రాభిషేక కార్యక్రమ అనంతరం కార్యక్రమంలో పాల్గొంటున్న బ్రాహ్మణులు ఈ సమస్యపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రితో పాటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసి విజ్ఞాన పత్రాన్ని అందజేసి సమస్యలను పరిష్కారించాలని కోరబోతున్నామని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాన్ని అనుసరించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాప కులు బాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అడుగులు

విశాలాంధ్ర-ఘంటసాల : ఉద్యమ్ రిజిస్ట్రేషన్ తీసుకొని సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ఉద్యం రిజిస్ట్రేషన్ పోర్టల్ నందు నమోదు చేయడం కోసం జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఘంటసాల మండల పరిషత్ కార్యాలయం నందు ఉద్యం రిజిస్ట్రేషన్ క్యాంప్ శనివారం నిర్వహించారు. జిల్లా పరిశ్రమలు కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ పి.ప్రదీప్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం వారు సూక్ష్మ చిన్న పరిశ్రమల వృద్ధిలో భాగంగా రాంప్ ప్రోగ్రాం ద్వారా అంది స్తున్న వివిధ ప్రోత్సాహకాలను ఉపయోగించు కుని ఎంఎస్ఎంఈ సెక్టార్ అభివృద్ధి చెందాల్సిందిగా ఆకాంక్షించారు. ప్రభుత్వం వారు ప్రాధాన్యతా రంగంలోని ఎంఎస్ఎంఈ లకు అందించే వివిధ రుణ సదుపాయాలు మరియు సబ్సిడీల ద్వారా లబ్ది పొందేందుకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరని కావున ప్రతి పారిశ్రామిక మరియు వ్యాపారవేత్తలంతా తమ యూనిట్స్ కు సంబం ధించి ఉద్యమ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా పొందా లని సూచించారు. ఎంపీడీఓ డి.సుబ్బా రావు, పరిశ్రమల ప్రోత్సాహక అధికారి వై.నాగేంద్ర పాల్గొని ప్రభుత్వం వారు అందించు సహకారం ఉపయోగించు కుని ప్రతి ఒక్కరు లబ్ధి పొందాలని సూచించారు. వ్యాపారస్తులు, అధికారులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ జేఏసీ గౌరవ సలహాదారులుగా లక్ష్మి నరసయ్య



విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర గౌరవ సలహాదారులుగా కవి రచయిత సాహితీ విమర్శకులు గుంటూరు లక్ష్మి నరస య్యను ఈ నెల 30వ తేదీన తీసుకోవడమైనదని ఆంధ్ర ప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటి కొండ నరసింహారావు శనివారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసి రాష్ట్ర ప్రతినిధుల సభ గుంటూరులో జరిగిందని, అనంతరం తీసుకున్న(తీర్మానం) నిర్ణయాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా విజ యవాడ గొల్లపూడి నివాసి గుంటూరు లక్ష్మి నరసయ్యని గౌరవ సలహ దారు లుగా తీసుకున్నట్టు తెలిపారు. నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర సలహాదారులుగా మూడు సంవత్సరాల కాలం కొనసాగుతారని తెలియజేశారు.

రైలు నుంచి జారిపడిన యువకుడు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మాచర్ల-రేపల్లె ప్యాసింజర్ రైలు నుంచి జారిపడి యువకుడికి గాయాలైన సంఘటన పెదకూరపాడు రైల్వే స్టేషన్ వద్ద శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, ప్రయాణికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదకూరపాడు నియోజకవర్గం అచ్చంపేట మండలం తాళ్లచెరువు గ్రామానికి చెందిన 25 సంవత్సరాల వయసు కలిగిన దాసరి దిలీప్ సత్తనపల్లి సత్తనపల్లి రైల్వే స్టేషన్‌లో మాచర్ల రేపల్లె ప్యాసింజర్ ఎక్కాడు. మార్గమధ్యలో పెదకూరపాడు రైల్వే స్టేషన్ సమీపంలో దిలీప్‌కు ఒకసారిగా పిడుసులు రావడంతో డోర్ వద్ద కూర్చున్న దిలీప్ రైల్ నుంచి జారిపడ్డాడు. విషయం తెలుసుకున్న తోటి ప్రయాణికులు పెదకూరపాడు రైల్వేస్టేషన్‌లో సమాచారం ఇవ్వగా 108 సహాయంతో సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. దిలీప్ తల భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు వద్ద వివరాలు తీసుకొని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తండ్రి బాబు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా పిడుసుల వ్యాధితో బాధపడుతున్నాడని ఇంట్లో తెలియకుండా గుంటూరు వైద్యశాలకు వెళ్లే క్రమంలో ఇలా జరిగిందని తెలిపారు.

రూ.1,43,116లు పలికిన గణేష్ లడ్డు

విశాలాంధ్ర-తాడేపల్లి : గణేష్ ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజైన శనివారం ఎంటీ ఎంసీ పరిధిలోని కుంచన పల్లి బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుని 11 కేజీల లడ్డు వేలంపాటను నిర్వాహకులు నిర్వహించారు. గ్రామానికి చెందిన కాజా దుర్గాప్రసాద్ రూ. 1,43,116లకు చేజిక్కించుకున్నారు. అనంతరం బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుడి ఊరేగింపు మేళతాళాలతో, డీజే సౌండ్ సిస్టంతో, భక్తి పాటలతో అంగరంగ వైభవంగా జరిగింది. సీపీఎం తాడేపల్లి మండల నాయకులు కాజా వెంకటేశ్వరరావు, తవ్వా లక్ష్మీ వెంకట రమణారావు, కాజా కాశీ రాంబాబు, బాల గణేష్ యూత్ వలంటీర్లు సిద్ధు, సంపత్, అఖిల్, శివరాం, గోపి, మహేశ్వరరెడ్డి, శివరామిరెడ్డి, గుణ, షణ్ముఖ, విగ్నేష్, సాయి శ్రీధర్, గ్రామ పెద్దలు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

రూ.2.35 కోట్ల కరెన్సీతో గణనాథుడికి అలంకరణ

విశాలాంధ్ర-మంగళగిరి : వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేశ వ్యాప్తంగా కొలువైన గణ నాథుడు పూజలు అందుకుంటున్నాడు. పలువురు తమ అభిరుచికి తగినట్లుగా ఏర్పాటు చేసిన మండపాలతో పాటు విభిన్న రూపాల్లో గణపతులను పూజిస్తున్నారు. ఈ కోవలోనే గుంటూరు జిల్లా మంగళగిరిలో కొలువైన పార్వతీ పుత్రుడు ప్రత్యే కంగా ఆకట్టుకుంటున్నాడు. వివరాల్లోకి వెళితే... గుంటూరు జిల్లా మంగళగిరి మెయిన్ బజారులోని కస్తూరి కంగన్ హాల్ ఎదుట ఆర్యవైశ్య ప్రముఖులు సంకా బాలాజీ గుప్తా బ్రదర్స్ ఆధ్వర్యంలో వ్యాపార ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘాలు, మహిళా సంఘాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడు ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు. గణపతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారిని రూ. 2.35 కోట్ల కరెన్సీతో ప్రత్యేకంగా అలంకరించారు. దీంతో భక్తులు గణనాథుడిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

వాయు కాలుష్య నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగరంలో వాయు కాలుష్య నియంత్రణకు నగరపాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా ఎండ్ టు ఎండ్ రోడ్ల నిర్మాణం, మిషన్ గ్రీన్ గుంటూరు ద్వారా పచ్చదనం పెంపు వంటి చర్యలు తీసుకుంటుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నేషనల్ ఎయిర్ క్లీన్ ప్రోగ్రాం (ఎన్.క్యాప్)లో భాగంగా నగరంలో చేపట్టాల్సిన అంశాలపై వివిధ శాఖల అధికారులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వాయు కాలుష్యం తగ్గించి, ఆహ్లాదకరమైన వాతావరణంను ప్రజలకు అందించేందుకు మిషన గ్రీన్ గుంటూరులో భాగంగ దశల వారీగా 5 లక్షల మొక్కలు నాటేలా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ప్రొఫెసర్ బాల ప్రసాద్ సూచనల మేరకు రానున్న కాలంలో గుంటూరు నగరాన్ని కాలుష్య రహిత వాతావరణ నగరంగా తీర్చిదిద్దుకోవ డానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో జీఎంసి ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ప్రొఫెసర్ బాలప్రసాద్(ఆంధ్రా యూనివర్సిటీ), డీఎఫ్ఓ హిమశైలజ, జిల్లా పరిశ్రమల శాఖ డిడి మధుసూధన్ రెడ్డి, ఇంచార్జి డీఎస్ఓ కె.శ్రీనివాస్, ఆర్టీఓ కే.శ్రీహరి, ఏఓ సునీల్ కుమార్,ఏపిపిసిబి అనలిస్ట్ వెంకటేశ్వరరావు, కన్సల్టెంట్ కోమలి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఒరిగిందేమీ లేదు: చాంద్ బాషా

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : గత వైసిపి ప్రభుత్వం లో కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కానీ ఉద్యోగులకు ఒరిగిందేమీ లేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఏ) గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్ భాష అసహనం వ్యక్తం చేశారు. స్థానిక అంకమ్మ నగర్ లో ఉన్న ఏపీ జీఈఏ కార్యాలయం నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైసిపి పాలనలో ఉద్యోగులు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.25 వేల కోట్లు ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు చెల్లించకుండా మోసం చేసిన ఘనత ఆనాటి ప్రభుత్వానికే చెందుతుందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో నేటి వరకు కూడా ఉద్యోగుల సమస్యలపై మాట్లాడకుండా మౌనంగా ఉండటాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ ప్రభుత్వంలోఇప్పటి వరకు ఐఆర్ లేదు..డీఏలు లేవు..పెండింగ్ బకాయిల ఊసే లేదని ఆరోపించారు. సిపిఎస్, జిపిఎస్ ల గురించి ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం ఈ ప్రభుత్వం తీసుకున్న దాఖలాలు లేవన్నారు. అసలు ఉద్యోగుల సమస్యలపై చర్చించుటకు కమిటీ కూడా వేయలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందా ? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆందోళన కార్యక్రమాలకు సిద్ధంగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజ్ కార్యదర్శి కరీముల్లా షాఖాద్రి, జిల్లా సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోటా సాహెబ్, నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, నగరశాఖ కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద రత్తయ్య, నగరశాఖ ఉపాధ్యక్షులు నాగారాజు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు ఇచ్చిన పోలీసులే అడ్డుకోవడం కక్షపూరిత చర్యే

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : వినాయక నిమజ్జనానికి అన్నీ అనుమతులు ఇచ్చిన పోలీసులే కక్షపూరిత చర్యలకు పూనుకోవడం విడ్డూరంగా ఉందని వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగ అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. అధికార పార్టీకి కొమ్ముకాస్తూ ప్రతిపక్ష పార్టీ వాళ్ళని అడ్డుకుంటూ పోలీసులు చేస్తున్న చిల్లర రాజకీయాలపై డాక్టర్ అశోక్ శనివారం విలేకరుల సమావేశంలో తప్పుపట్టారు. పై సంఘటనలో పోలీసులు చూపిన అత్యుత్సాహమే భవిష్యత్తులో కూటమి పాలనకు ముగింపుగా డాక్టర్ అశోక్ అభివర్ణించారు. ఎమ్మెల్యే యరపతినేని అనుమతి లేకుండా డీజే సౌండ్స్ పెట్టడానికి వీలు లేదని పోలీసులు చెప్పటం హాస్యాస్పదంగా ఉందని కానీ ఎమ్మెల్యే యరపతినేని ఇలాంటి విషయాలపై అభ్యంతరం చెప్పే వ్యక్తి కాదని గుర్తుచేశారు. అనుమతి లేకుండా కూటమి నేతలు డీజేలు, పార్టీ జెండాలు, పార్టీ నాయకుల ఫొటోలతో డాన్సులు వేస్తున్న పోలీసులకు కనిపించకపోవడం వెనుక ఉన్న అంతర్యం ఏంటన్నారు.

కృష్ణా జిల్లాకు వీఎం రంగా పేరు పెట్టాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : కృష్ణా జిల్లాకు వంగవీటి మోహనరంగా పేరు పెట్టాలని కోరుతూ శనివారం తాడేపల్లిలోని వారధి సమీపంలోని సోము వీర్రాజు నివాసంలో ప్రజా కాపునాడు సంక్షేమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజానాయకుడు వంగవీటి మోహనరంగా పేరును కృష్ణా జిల్లాకు లేదా విజయవాడ కేంద్రంగా ఉండేలా నూతన జిల్లాకు పేరు పెట్టాలని కోరారు. బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ప్రస్తుత ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాపు నాయకుడు అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉన్న వంగవీటి మోహనరంగాకి రాష్ట్రవ్యాప్తంగా అలాగే కృష్ణ, గుంటూరు జిల్లాల్లో అభిమానులు ఉన్నారని అన్నారు. అలాంటి వ్యక్తులను రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా గౌరవిస్తుందని అన్నారు. కృష్ణ జిల్లాకి వంగవీటి మోహనరంగా పేరు పెట్టే విధంగా కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రజా కాపునాడు సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి అంజిబాబు, బీజేపీ జిల్లా నాయకులు టంకశాల ఈశ్వర్ నాయుడు, తాడేపల్లి పట్టణ ప్రజా కాపునాడు సంక్షేమ సంఘం అధ్యక్షులు పుల్లెపు భాస్కరరావు, కార్యదర్శి మోహన్ రావు, తాడికొండ నాగేశ్వరరావు, అడపా నరేష్, నక్కా నవీన్ రాజా, ములబంటి వెంకటేష్, పూడి రమణ, సాయి, గాజుల కృష్ణ తదితరులు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ పవన్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం పొన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ బాజీ సాహెబ్, ప్యానెల్ న్యాయవాది మగ్బుల్ బేగ్ అధ్యక్షతన శ్రీ వెంకటేశ్వర జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసులు ఇతర సివిల్ కేసులపై విద్యార్థులకు విపులీకరించి వివరించారు. ఉచిత న్యాయ సలహా కొరకు పారా లీగల్ వలంటీర్లు కోర్టులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయవాది కేతన సతీష్ కుమార్ షేక్ ముజీర్, పారా లీగల్ వలంటీర్ తాజ్ ముంతాజ్ బేగ్ పలువురు పాల్గొన్నారు.

ఆమ్ ఆద్మీ నియోజకవర్గ కన్వీనర్‌గా నరసింహారావు

విశాలాంధ్ర-తాడికొండ : ఆమ్ ఆద్మీ పార్టీ తాడికొండ నియోజకవర్గ కన్వీనర్‌గా రావపూడి వెంకట నరసింహారావును నియమించారు. ఈ మేరకు రాష్ట్ర కన్వీనర్ ఎస్.రమేష్ కుమార్ నుంచి నియామక ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ కృషి చేస్తానని నరసింహారావు శనివారం తెలిపారు.

నిమజ్జనంలో అపశ్రుతి.. వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని అమరావతి పరిధి లోని తుళ్లూరు మండలం రాయపూడిలో శనివారం వినాయక విగ్రహం నిమజ్జన ఊరేగింపులో అపశ్రుతి చోటుచేసుకుంది. బాణసంచా కాల్చడంతో జరిగిన ప్రమాదంలో కురగంటి పేరయ్య(64) అనే వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో ఆయనను తుళ్లూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించారు. వైద్యాధికారి డి.శ్రీనివాస్ ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన చికిత్స నిమిత్తం 108 వాహనంలో గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. 40 శాతం మేర కాలిన గాయాలయ్యాయని ఆయన చెప్పారు. వినాయక విగ్రహాన్ని ట్రాక్టర్‌పై ఊరేగింపుగా తీసుకెళ్తూ విద్యుత్ భవనం సమీపంలో ఆర్ అండ్ బీ రోడ్డులో సీమ టపాకాయలు కాల్చడంతో ప్రమాదం జరిగింది. మండుతున్న సీమటపాకాయలు రోడ్డుపక్కన ఉన్న ఆటోలో పడ్డాయని, దీంతో ఆటోలో ఉంచిన బాణసంచా సామగ్రి అంటుకొని మంటలు రేగి ఆటోను ఆనుకొని నిలబడి ఉన్న పేరయ్య గాయపడ్డాడని స్థానికులు చెప్పారు. ఈ ప్రమాదంలో ఆటో కొంతమేర దెబ్బతింది.

మహిళలు ఆర్థికంగా చేయూత

విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట: మహిళలు ఆర్థికంగా రాణించేందుకు, స్వయం సహాయక మహిళా సంఘాలకు రుణాలు ఇవ్వడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పీపుల్స్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ వ్యవస్థాపక చైర్మన్ చుక్కపల్లి అరుణ్ కుమార్ తెలిపారు.పీపుల్స్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ 12వ సర్వసభ్య సమావేశం లయోలా ఆడిటోరియంలో శనివారం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి సుమారు 4 వేల మంది సభ్యులు హాజరయ్యారు. సమావేశానికి ముందు చైర్మన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కార్యకలాపాలపై నివేదికను సమర్పించారు. అనంతరం చైర్మన్ ఎల్లారావు మాట్లాడుతూ, "ఈ సొసైటీని 2013లో ప్రారంభించామని ఇప్పటి వరకు 11 సంవత్సరాలు పూర్తి చేసుకొని 12వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందన్నారు. 25 మందితో ప్రారంభమైన ఈ సొసైటీ నేడు 72 వేల మంది సభ్యులతో ముందుకు సాగుతోంది" అని తెలిపారు. "సంస్థ ఎప్పటికప్పుడు లాభాలతో ముందుకు వెళ్తోందని ప్రస్తుతం ఉన్న సభ్యుల్లో 60 శాతం మంది పేద, బడుగు వర్గాల మహిళలే అన్నారు. వీరికి రుణాలు ఎక్కువగా అందించామని భవిష్యత్తులో సభ్యుల సంఖ్యను లక్షకు పెంచడమే మా లక్ష్యం" అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సొసైటీ రూ.2 కోట్లు 97 లక్షల లాభం సాధించిందని తెలిపారు. త్వరలో మరిన్ని శాఖలను ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక చైర్మన్ చుక్కపల్లి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ, "బ్యాంకు పుష్కరకాలంగా అభివృద్ధి చెందిందని వెల్లడించారు. ఈ అభివృద్ధికి పేద, మధ్యతరగతి మహిళలే కారణం" అని పేర్కొన్నారు.

నోట్లతో బొజ్జ గణపయ్యకు అలంకరణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కనున్న పోతిన చిన్నా నగర్ లోని అస్త్ర అపార్ట్మెంట్ సెల్లారులో వినాయక చవితి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా శనివారం వినాయక విగ్రహాన్ని మహిళా బృందాలు రూ 20 నోట్లతో అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ విగ్నేశ్వరా సేవా సమితి ఆధ్వర్యంలో మూడో వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా మహిళా బృందం వినాయకుని సన్నిధిలో శ్రీ లలితా పారాయణ పఠనం జరుపుతున్నారు. ఆదివారం వినాయక నిమజ్జనం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు.

ఘనంగా గణేష్ నిమజ్జనాలు

విశాలాంధ్ర, ఉయ్యూరు: వినాయక నవరాత్రులు భాగంగా మూడో రోజు మండలంలోని పలు గ్రామాల్లో వినాయక నిమజ్జన ఊరేగింపులు జరిగాయి మండలంలోని కాటూరు కలవపాముల కడవకొల్లు గ్రామాల్లో డప్పు వాయిద్యాలతో భారీ గణనాథుని విగ్రహాలు తోడుకొని గ్రామంలో ఊరేగింపులు జరిపారు అనంతరం రైవస్ కాలవలో నిమజ్జన కార్యక్రమం పూర్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల భక్త సమాజాలు భక్తులు వందలాది మంది ఊరేగింపులో పాల్గొన్నారు.

విద్యార్థుల మానసిక,శారీరక పురోగాభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : పాఠశాలలోని విద్యార్థుల వ్యక్తిగత మానసిక,శారీరక పురోగాభివృద్ధికి వ్యాయామ ఉపాధ్యాయులు కృషి ఎంతైనా అవసరమని రాష్ట్ర పాఠశాల విద్యా ప్రాంతీయ (కాకినాడ) సంచాలకులు జి.నాగమణి పేర్కొన్నారు.శనివారం ఎన్ టి ఆర్ జిల్లా విద్యాశాఖాధి కార్యాలయం లో స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సెన్స్ అవార్డు ల ప్రదానోత్సవం జరిగింది.ఈ కార్యక్రమానికి నాగమణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేడు విద్యార్థులు ప్రతి చిన్న విషయానికి మానసిక ఒత్తిడికి గురై ఆత్మ హత్యలు దాకా వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు దేనినైనా ఎదుర్కొనే మానసిక స్థైర్యం ఉందని అది వ్యాయామ ఉపాధ్యాయులు వల్లే సాధ్యమవుతుందని అన్నారు.అన్ని ఒత్తిళ్లను అధిగమించడానికి అది ఒక్క వ్యాయామం ,ఆటల వల్లే సాధ్యమని,కావున పాఠశాలల్లో వ్యాయామం క్రీడలు తప్పనిసరిగా జరిగేలా వ్యాయామ ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని కోరారు.జిల్లా విద్యాశాఖాధి కారి యు వి సుబ్బారావు మాట్లాడుతూ చిన్న దేశాలు ఒలింపిక్స్ లో పతకాల సాధించడం లో ముందంజలో ఉన్నాయని మనం చాలా వెనుకంజలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలల్లో విద్యార్థులు అందరూ ఆటలు ఆడేలాగా వ్యాయామ ఉపాధ్యాయులు చొరవ చూపించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సెన్స్ అవార్డు రాష్ట్రం లోని ఎన్ టి ఆర్ జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం ఎంతో గర్వ కారణం అని,గత మూడేళ్ళనుంచి ఈ అవార్డులను రాష్ట్రం లో నే ఎన్టీఆర్ జిల్లా దక్కించు కోవడం సరికొత్త రికార్డు అని హర్షం వ్యక్తం చేశారు.అనంతరం రాష్ట్రం లోని ప్రథమ స్థానం సాధించిన నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రవిప్రసాద్,వ్యాయామ ఉపాధ్యాయులు టి శ్రీలత,టి.విజయ వర్మ లను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.అదేవిధంగా జిల్లా లో ద్వితీయ స్థానం కె బి సి జిల్లా పరిషత్ హై స్కూల్,తృతీయ స్థానం ఎస్ టి వి ఆర్ మున్సిపల్ హై స్కూల్,చతుర్థ స్థానం నిడమానూరు జిల్లా పరిషత్ హై స్కూల్,ఐదవ స్థానం ఎస్ కపివివి హిందూ హైస్కూల్‌కు అవార్డు లను అందజేశారు. గత మూడేళ్ల నుంచి పాఠశాల క్రీడల్లో ఎన్టీఆర్ జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానం నిలవడానికి తోడ్పడిన జిల్లా విద్యా శాఖ అధికారి యు సుబ్బారావును వ్యాయామ ఉపాధ్యాయు లను సత్కరించారు. కార్యాలయ సూపరింటెం డెంట్ జి.రమణ కుమారి,వ్యాయామ ఉపాధ్యాయులు భాస్కర్, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

పెడన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

విశాలాంధ్ర- పెడన : పెడన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం చైర్ పర్సన్ కటకం నాగ కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో 12వ వార్డు జనసేన పార్టీ కౌన్సిలర్ మట్టా. శివ పావని మాట్లాడుతూ ట్యాంకర్ల ద్వారా ప్రైవేట్ వ్యక్తులకు మంచినీరు సరఫరా చేసే విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని ఫలితంగా మున్సిపల్ ఆదాయానికి గండి పడుతుందని ఆమె ఆరోపించారు. మంచినీటి సరఫరా కోసం తీసుకుంటున్న డబ్బులు మున్సిపల్ ఖాతాకు జమ చేయకపోవడం శోచనీయమని ఆమె విమర్శించారు. ఈ నెలలో మంచినీటి కోసం ఎన్ని చలానాలు కట్టించుకున్నారని ఆమె ప్రశ్నించగా రెండు చలానాలు కట్టించుకున్నామని అధికారులు బదులిచ్చారు. పలువురికి మంచినీరు అందించి కేవలం రెండు చలానాలు మాత్రమే వచ్చాయని అధికారులు చెప్పటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. సున్నంను మున్సిపల్ వాహనాల ద్వారా ఎందుకు తీసుకు వస్తున్నారని ఆమె ప్రశ్నించారు. మున్సిపాలిటీకి సున్నం సరఫరా చేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్ ది కాగా మున్సిపల్ వాహనాల ద్వారా తెచ్చుకోవాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ఆమె అధికారులను నిలదీశారు. సున్నం నిలవ చేసే సదుపాయం ఇక్కడ లేనందున కాంట్రాక్టర్ గోడౌన్ నుంచి మున్సిపల్ వాహనాల ద్వారా సున్నం తెచ్చుకోవాల్సి వస్తుందని అధికారులు సమాధానం చెప్పారు. కాగా అజెండాలోని తొమ్మిది అంశాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. చైర్పర్సన్ కటకం నాగకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషనర్ లింగం రెడ్డి. చంద్రశేఖర్ రెడ్డి మేనేజర్ మట్టా. రాజా, టిపిఓ బళ్ళ. సృజన కుమారి, ఆదిలున్నిసా పాల్గొన్నారు.

వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్

విశాలాంధ్ర- విజయవాడ స్పోర్ట్స్ : గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ గల క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేందుకు కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఏర్పాటు చేసిన వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆగస్టు 31వ తేదీ ఆదివారం నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం జమ్మవరం గ్రామంలో జిల్లా పరిషత్ స్కూల్ గ్రౌండ్ లో జరగనుంది. ఈ ఫైనల్ మ్యాచ్ లో 11 బుల్లెట్స్ జమ్మవరం టీమ్ వర్సెస్ కింగ్ ఆఫ్ బోడవాడ జమ్మవరం యూత్ జట్లు తలపడనున్నాయి. ఈ మేరకు ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయం నుంచి ఎన్.ఐ.ఆర్.డి ఎన్టీఆర్ జిల్లా కో ఆర్డినేటర్ జి.వి.నరసింహారావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.వికసిత్ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ మ్యాచ్ ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. మ్యాచ్ అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం వుంటుందన్నారు. ఈ , ముఖ్యఅతిథులుగా హాజరయ్యే కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభిస్తారని, ఎంపీ కేశినేని శివనాథ్ , ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ విజేతలకు బహుతులు ప్రధానం చేస్తారని వివరించారు.వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతకు రూ.10,116 లు, రన్నర్స్ జట్టుకి రూ.7,116 లు నగదు పురస్కారం అందజేయనున్నట్లు వివరించారు. విజేతలతో పాటు ఈ టోర్నమెంట్ లో ఆడిన 20 క్రికెట్ జట్ల కు ఎంపీ కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో టీమ్ కి ఒక క్రికెట్ కిట్ అందజేయనున్నారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు ఎంపీ కేశినేని శివనాథ్ గ్రామల పునర్వికాసం కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వికసిత్ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపీ కేశినేని శివనాథ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సమాజంలోని మహిళలను గౌరవించాలి

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : సమాజంలోని ప్రతి మహిళను గౌరవించాలని హీరో మంచు మనోజ్ సూచించారు. కులాలను రూపు మార్చాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్టూడెంట్ ట్రైబ్ ఆధ్వర్యంలో జరిగిన విద్యా సదస్సుకు హీరో మంచు మనోజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులు యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి ఒక్కరిలో ఒక హీరో ఉంటాడని ఆ హీరోని మేల్కొలిపితే అద్భుతాలు సృష్టించడంతోపాటు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆయన తెలిపారు. విద్యార్థులు ఒకే లక్ష్యంతో ముందుకు సాగే క్రమంలో ఏదైనా అడ్డంకులు ఎదురైతే నిరాశ చెందుతారని సూచించారు. తాను తన జీవితంలో ఎన్నో వడిదుడుకులను ఎదుర్కొన్నానని పట్టుదలతో జీవితంలో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.

ప్రతి ఒక్కరి జీవితంలో హిట్టు ఫ్లాపులు అనేవి సహజంగా ఉంటాయని ఒడిదుడుకులు ఎదురైన సమయంలో మనోధైర్యంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఆడవారి అనేది తగల కూడదని ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని ఆయన చెప్పారు. తాను నటించిన మిరాయి చిత్రం సెప్టెంబర్ 12వ తేదీన విడుదల కానుందని ఆ చిత్రాన్ని ప్రేక్షకులు వీక్షించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఒక విద్యార్థికి ల్యాప్‌టాప్ ను ఆయన ఉచితంగా అందజేశారు